ప్రజాశక్తి

బుధవారం 1 నవంబర్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

పులిచింతలలో తగ్గిన నీటి నిల్వ!

- జొన్న,మొక్కజొన్నకు అవకాశం లేనట్టేనా?
- రబీ సాగుపై అయోమయం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

కృష్ణా డెల్టా ఆయకట్టు స్థిరీకరణకు ఉద్దేశించిన పులిచింతల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఈ ఏడాది ఖరీఫ్‌లో వరి పంటను కాపాడేందుకు ఎంతో ఉపయోగపడింది. దీంతో పులిచింతల జలాశయంలో నీటి నిల్వ గణనీయంగా తగ్గింది. పులిచింతల జలాశయం గరిష్టనీటి నిల్వ 45.77 టిఎంసిలు కాగా మంగళవారం సాయంత్రానికి 20.85 టిఎంసిల నీటి నిల్వ ఉంది. ఇంకా 10 టిఎంసిల వరకు వరి సాగుకు నీరు ఇవ్వాల్సి ఉందని, మిగతా 10 టిఎంసిలు రానున్న ఆరు నెలల్లో తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాల్సి ఉంటుందని అందువల్ల రబీ సాగుకు నీరు ఇచ్చే అవకాశాలు లేవని వ్యవసాయ, నీటి పారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. ఇందువల్ల కేవలం మినుము, పెసర తప్ప ఇతరపంటలు వేయవద్దని రైతులకు అధికారులు సూచిస్తున్నారు.

గతేడాది పులిచింతలలో ఇదే సమయానికి 40 టిఎంసిల నీరు నిల్వ ఉండగా ఈ ఏడాది ఎగువ నుంచి ప్రవాహం లేకపోవడం వల్ల నీటి నిల్వ సగానికి సగం తగ్గింది. అంతేగాక సాగర్,శ్రీశైలంలో కూడా నీటి నిల్వ పెరగడం లేదు. సాగర్ జలాశయంలో గరిష్టనీటి నిల్వ 312.04 టిఎంసిలు కాగా 158 టిఎంసిల నిల్వ ఉంది. శ్రీశైలంలో విద్యుత్తు ఉత్పత్తి వల్ల 6342 క్యూసెక్కుల నీరు వస్తోంది. ఇదే స్థాయిలో కుడి, ఎడమ కాల్వలకు విడుదల చేస్తున్నారు. సాగర్‌లో గత ఏడాది ఇదేరోజుకు 311.74 టిఎంసిల నీరు నిల్వ ఉందని ఈ ఏడాది సగానికి తగ్గిపోయింది. ఈ ఏడాది తీవ్ర వర్షాభావం వల్ల కృష్ణా డెల్టాలో ఏర్పడిన సాగునీటి సంక్షోభం నుంచి కొంత ఉపశమనం పొందేందుకు ఒక వైపు పులిచింతల, మరో వైపు పట్టిసీమ పథకాలు ఉపయోగపడ్డాయి. ముందస్తుగా పట్టిసీమ నుంచి ఎక్కువ నీటిని వినియోగించుకోకపోవడం వల్ల పులిచింతలలో నీటి నిల్వ బాగా తగ్గింది. పులిచింతలలో నీటి నిల్వ తగ్గడం వల్ల వర్షాభావం కొనసాగితే రబీ పంటలకు సాగు నీరు లభ్యమయ్యే పరిస్థితి లేదని అధికారులు చెబుతున్నారు. దీంతో రబీ సాగుపై అయోమయ పరిస్థితి నెలకొంటోంది. ప్రధానంగా పశ్చిమ డెల్టా పరిధిలోగుంటూరు, బాపట్ల జిల్లాల్లో నాలుగు లక్షల ఎకరాల్లో వరి సాగు జరగ్గా రెండో పంటగా రబీ పంటలు జొన్న, మొక్కజొన్న సాగుకు రైతులు సమాయత్తం అయ్యేందుకు నీటి

2లో

అప్పుల బాధతో యువ కౌలురైతు ఆత్మహత్య

మెయిన్‌లో

దీక్షల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

వార్త మెయిన్‌లో

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

పిఎసిఎస్ ఉద్యోగుల దీక్షల్లో ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు, కెఎల్ లక్ష్మణరావు

సాగర్ నీటిని వ్యవసాయానికి వాడొద్దు : పల్నాడు కలెక్టర్

పల్నాడు జిల్లాలో 17 కరువు మండలాలను ప్రభుత్వం సూచించినట్లు ప్రకటన

లోపలి పేజీల్లో

చంద్రబాబుకు బెయిల్‌పై టిడిపి శ్రేణుల సంబరాలు

కొండమోడు - పేరేచర్ల రహదారిపై ముందడుగు

మానవతా దృక్పథం - మహత్తర వైద్యం

వికాస్ హాస్పిటల్స్

ALL UNDER ONE ROOF

నేడే గొప్ప ప్రారంభం

నవంబర్ 1, 2023 - ఉ. 10.52 గంటలకు

వికాస్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న అతిథులకు హృదయ పూర్వక స్వాగతం సుస్వాగతం

విశిష్ట అతిథులు

శ్రీమతి విడదల రజిని
ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు

శ్రీ అంబటి రాంబాబు
జల వనరుల శాఖామాత్యులు

శ్రీ ఆదిమూలపు సురేష్
మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్‌మెంట్ శాఖామాత్యులు

శ్రీ మేరుగ నాగార్జున
సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు

శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారులు

శ్రీ గల్లా జయదేవ్
పార్లమెంట్ సభ్యులు, గుంటూరు

శ్రీ శ్రీకృష్ణ దేవరాయలు
పార్లమెంట్ సభ్యులు, నరసరావుపేట

శ్రీ లేళ్ల అప్పిరెడ్డి
శాసన మండలి సభ్యులు

శ్రీ మద్దాలి గిరిధరరావు
శాసన సభ్యులు, గుంటూరు వెస్ట్

శ్రీ యేసు రత్నం
శాసన మండలి సభ్యులు

శ్రీ కె. మనోహర్ నాయుడు
మేయర్, గుంటూరు

శ్రీ కె. వెంకట రోశయ్య
శాసన సభ్యులు, పొన్నూరు

శ్రీ సాధు రాజేష్ ఉమా మహేశ్వరి
23వ డివిజన్ కార్పొరేటర్, గుంటూరు

శ్రీ కె. బలరామ కృష్ణమూర్తి
శాసన సభ్యులు, చీరాల

శ్రీ బాచిన చెంచు గరటయ్య
మాజీ శాసన సభ్యులు

డా. ఎ. శ్రవణ్ కుమార్ బాబు
MBBS DCH
DM & HO గుంటూరు

గౌరవ అతిథులు

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు
చీఫ్ విప్, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి

శ్రీ మహమ్మద్ ముస్తఫా షేక్
శాసన సభ్యులు, గుంటూరు ఈస్ట్

శ్రీమతి హెన్రి క్రిస్టినా
జిల్లాపరిషత్ చైర్ పర్సన్, గుంటూరు

శ్రీమతి సుచరిత
శాసన సభ్యులు, పత్తిపాడు

శ్రీ నంబూరు శంకరరావు
శాసన సభ్యులు, పెదకూరపాడు

శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు
శాసన సభ్యులు, వినుకొండ

శ్రీ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి
శాసన సభ్యులు, నరసరావు పేట

శ్రీ కాసు మహేష్ రెడ్డి
శాసన సభ్యులు, గురజాల

శ్రీ డొక్కా మాణిక్యవరప్రసాద్
శాసన మండలి సభ్యులు

శ్రీ మర్రి రాజశేఖర్
శాసనమండలి సభ్యులు

శ్రీ ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి
రాజ్యసభ సభ్యులు

శ్రీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి
గుంటూరు పార్లమెంట్ YSRCP ఇంచార్జి

శ్రీ వనమా బాలవజ్ర బాబు
డిప్యూటీ మేయర్ 1, గుంటూరు

శ్రీమతి షేక్ సజీలా
డిప్యూటీ మేయర్ 2, గుంటూరు

శ్రీ బాచిన చైతన్య
అద్దంకి YSRCP ఇంచార్జి

శ్రీ కాకుమాను రాజశేఖర్
లిడ్‌క్యాప్ చైర్మన్

శ్రీ పాలరాజు, IPS
ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సౌత్ కోస్టల్ జోన్, గుంటూరు రేంజ్, గుంటూరు

శ్రీ ఎం. దయాసాగర్, IRS
మేనేజింగ్ డైరెక్టర్, మచిలీపట్నం పోర్ట్ అభివృద్ధి కార్పొరేషన్

గళ్ళా రామచంద్రరావు
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
వికాస్ హాస్పిటల్స్ & శ్రీ భ్రమర గ్రూప్

డా. సుధాకర్ కనుమూరి
కార్డియాలజిస్ట్
డైరెక్టర్

డా. సురేంద్ర నాగులపాటి
వాస్కులర్ సర్జన్
డైరెక్టర్

డా. నిహారిక
నెఫ్రాలజిస్ట్ & ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్
డైరెక్టర్

డా. కనక దుర్గ
అనస్థీషియాలజిస్ట్ & క్రిటికల్ కేర్
డైరెక్టర్

VIKAAS HOSPITALS
Caring with Compassion

హెల్ప్ లైన్ నెం.: 77319 60108, 77319 62108

వికాస్ హాస్పిటల్స్, కలెక్టర్ ఆఫీస్ రోడ్, నగరంపాలెం, గుంటూరు

www.vikaashospitals.com | /vikaashospitals

greenfmc

PROMOTED BY

ఇల్లంటే తల్లిలాంటిదని మా విశ్వాసం

శ్రీ భ్రమర టౌన్‌షిప్స్ ప్రైవేట్ లిమిటెడ్

గుంటూరు | కృష్ణ | ఎన్.టి.ఆర్ | బాపట్ల | పల్నాడు | ప్రకాశం www.sribhramara.com | Follow us:

SRI BHRAMARA
Building Future

కొండమోడు - పేరేచర్ల రహదారిపై ముందడుగు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పేరేచర్ల-కొండమోడు జాతీయ రహదారి నిర్మాణంలో కదలిక వచ్చింది. 49 కిలో మీటర్ల మేరకు నాలుగు వరసల రహదారి నిర్మాణం నిమిత్తం నవంబరు ఆరున టెండర్లు ఖరారు కానున్నాయి. రహదారి నెంబరు 167 ఎజిగా నామకరణం చేశారు. ఇందుకు సంబంధించి కేంద్ర ఉపరితల రవాణమంత్రిత్వ శాఖ నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ఇప్పటికే పిలిచిన టెండర్లులో 9 సంస్థలు తమ దరఖాస్తులను దాఖలు చేశాయి. అర్హత ప్రాతిపదికన ఈనెల 6న టెండరు ఖరారు అవుతంది.

గుంటూరు-పల్నాడు జిల్లాలకు ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ రహదారి నిర్మాణంపై దాదాపు 20 ఏళ్లుగా పెండింగ్‌లో ఉంది. ప్రధానంగా గుంటూరు-హైదరబాద్ వెళ్లేందుకు ఈ రహదారి ఉపయోగపడుతోంది. రోడ్డు ప్రమాదాలు నివారణకు, ప్రయాణ దూరం తగ్గుటకు.. ప్రధాన రహదారి అయిన ఈ జాతీయ రహదారి నిర్మాణం కోసం ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న పల్నాడు ప్రజానీకానికి ఈ రోడ్డు ఎంతో ఉపయోగపడుతుందని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు పేర్కొన్నారు.

4, 5 తేదీల్లో ఓటర్ల జాబితాపై అభ్యంతరాలకు స్పెషల్ క్యాంపెయిన్

ప్రజాశక్తి-గుంటూరు

ఓటర్ల జాబితా ముసాయిదాపై ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అభ్యంతరాల స్వీకరణకు నవంబర్ 4, 5 తేదీల్లో స్పెషల్ క్యాంపెయిన్ డేస్ నిర్వహిస్తామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఏమైనా అభ్యంతరాలు ఉంటే అందించవచ్చని నగర కమిషనర్ (ఇంచార్జి) పివికె భాస్కర్ తెలిపారు. మంగళవారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్-2024 ముసాయిదాపై రాజకీయ పార్టీల ప్రతినిధులు, సూపర్వైజరీ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ముసాయిదా ఓటర్ల జాబితాపై నవంబర్ 4, 5 తేదీల్లో నగరంలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాల్లో స్పెషల్ క్యాంపెయిన్ డేస్ నిర్వహిస్తామని చెప్పారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే వాటిని డిసంబర్ 9 లోపు అందించవచ్చన్నారు. సమావేశంలో ఏఈఆర్వోలు బి.శ్రీనివాసరావు, కోటయ్య, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సూపర్వైజరి అధికారులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ కోర్టు సూపరింటెండెంట్ పాపిరెడ్డి స్వచ్ఛంద ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి-గుంటూరు లీగల్ : గుంటూరు ఎక్సైజ్ కోర్టులో సూపరింటెండెంట్, జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా పనిచేస్తున్న ఎన్‌రెడ్డి పాపిరెడ్డి మంగళవారం స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి పార్థసారథి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పాపిరెడ్డి వృత్తిపట్ల నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని, అందరితో స్నేహంగా ఉండేవారని చెప్పారు. మృదుస్వభావి అని ఇతరులకు సహాయపడే గుణం ఉన్నవారని అన్నారు. కోవిడ్ సమయంలో న్యాయశాఖ ఉద్యోగస్తులకు సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి జి.స్పందన మాట్లాడుతూ విధులను ఎంతో పట్టుదలతో, అలసత్వం లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేసే వారన్నారు. సహచర ఉద్యోగులతో, న్యాయవాదులతో స్నేహంగా ఉండేవారన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.సురేష్, జిల్లా కోర్టు ఏవో బి.సూరిబాబు, నాజర్, అసిస్టెంట్ నాజర్ పి.మల్లేశ్వరరావు, జ్యోతి, నాలుగో తరగతి ఉద్యోగ సంఘ నాయకులు ఆర్.చంద్రశేఖర్, ఆర్.శ్రీనివాసరావు, న్యాయశాఖ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం పాపిరెడ్డి దంపతులను న్యాయమూర్తులు సన్మానించారు.

సాగర్ నీటిని వ్యవసాయానికి వాడొద్దు : పల్నాడు కలెక్టర్

పల్నాడు జిల్లాలో 17 కరువు మండలాలను ప్రభుత్వం సూచించినట్లు ప్రకటన

సమావేశంలో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్

ప్రజాశక్తి-పల్నాడు

వర్షాభావ పరిస్థితులు దష్ట్యా నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నిల్వ వున్న 22 టీఎంసీల నీటిని త్రాగునీటి అవసరాలకు వినియోగించుకోవాల్సి ఉంటుందని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాల్లో ప్రాధాన్యత రంగాల శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్రాగునీటి అవసరాల కోసం ప్రతి 3 నెలలకు ఒకసారి 5 టీఎంసీల నీటిని విడుదల చేస్తారన్నారు. ఈ నీటిని సాగుకు వినియోగించరాదని రైతులుకు తెలియజెప్పాలన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆయికట్టు కింద ఉన్న రైతులకు అవగాహన కల్పించి విడుదల చేసిన నీటిని సాగునీటికి వినియోగించకుండా చూడాలని ఆదేశించారు. రైతులలో ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గుచూపు విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఖరీఫ్, రబీ సీజన్లలో పండిస్తున్న పంటలు వివరాలు సేకరించారు. జిల్లాలో పనిచేయని 27 ఎత్తిపోతల పథకాలను రైతుల 20 శాతం భాగస్వామ్యం తో మరమ్మతులు చేపట్టే విధంగా ప్రతిపాదన సిద్ధం చేసి ప్రభుత్వాన్ని పంపించాలని చెప్పారు. నాదెండ్ల, చిలకలూరిపేట, యడ్లపాడు, దాచేపల్లి, బెల్లంకొండ, క్రోసూరు, పెదకూరపాడు సత్తెనపల్లి, రాజుపాలెం, వినుకొండ, ఈపూరు మండలాలు కరువు రహిత మండలాలకు ప్రభుత్వం గుర్తించిందని మిగిలిన 17 మండలాలు కరువు పీడిత మండలాలుగా ప్రభుత్వం సూచించిందని తెలిపారు. ప్రతి వ్యవసాయ అధికారి ఒక ఎకరాను దత్తత తీసుకొని నీటి ఎద్దడి నివారణ పంటలపై అవగాహన యోగాత్మకంగా పంటలు పండించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. త్రాగునీటి అవసరాలకై అవసరమైన చోట ట్యాంకర్లతో నీటి సరఫరా కోసం ప్రతిపాదన సిద్ధం చేసి ముందస్తుగానే ప్రభుత్వానికి పంపించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఉద్యాన వన పంటలకు సంబంధించి పంటల సంరక్షణ కోసమని తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి, ఉద్యానవన శాఖ అధికారి బెన్ని, నాగార్జునసాగర్ ప్రాజెక్టు సూపెన్నింటి ఇంజనీర్ వరలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ సురేష్, ఎంఐపి అధికారి ఆంజనేయులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు బెయిల్‌పై టిడిపి శ్రేణుల సంబరాలు

నరసరావుపేటలో

ప్రజాశక్తి - గుంటూరు, పల్నాడు జిల్లా విలేకర్లు

టిడిపి అధినేత చంద్రబాబుకు నాలుగు వారాల బెయిల్ నేపథ్యంలో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో టిడిపి శ్రేణులు సంబంరాలు చేసుకున్నాయి. టపాసులుపేల్చి స్వీట్లు పంచుకున్నారు. ఇందులో భాగంగా గుంటూరులో మన్నవ మోహనకృష్ణ మిత్రమండలి భారీ ఎత్తున బాణాసంచి కాల్చి సంబరాలు జరుపుకున్నారు. టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు ఆధ్వర్యంలో కుంచనపల్లి టిడిపి మండల కార్యాలయం వద్ద, వడ్డేశ్వరం కార్యాలయం వద్ద, నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. పెద్ద ఎత్తున పాల్గొని, బాణసంచా కాల్చారు. అమర సుబ్బారావు, అరవపల్లి శ్రీనివాసరావు, కాట్రగడ్డ మధుసూదనరావు, వీరిశెట్టి శ్రీనివాసరావు, ఈపూరి బాబు, బిరుదుగడ్డ రమేష్, మద్దినేని సుబ్రమణ్యం, ఎస్.కె నాగూర్‌వలి, కోలాంటి మహేశ్వర రావు, శేషం శెట్టి శ్రీనివాసరావు, ఎస్కే నాగుల్, కోలాంటి అశోక్ పాల్గొన్నారు. గుండిమెడలో టిడిపి తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం శ్రేణులు స్వీట్లు పంపిణీ చేశారు. భారీగా బాణాసంచా, టపాసులు పేల్చారు. తెలుగు రైతు గుంటూరు జిల్లా అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్‌రెడ్డి, టిడిపి మండల ఉపాధ్యక్షులు గుండిమెడ రమేష్‌బాబు, గ్రామ అధ్యక్షులు చిగురుపాటి సుబ్బారావు, నామతోటి రాంబాబు కొల్లి సురేష్, షేక్ నాగుల్, షేక్ ఖాసింబాబు, అనుమోలు సాంబశివరావు, పాటిబండ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు. తాడేపల్లిలోని టిడిపి కార్యాలయం ముందు సంబరాలు నిర్వహించారు. పట్టణాధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో బాణసంచా కాల్చారు. మంగళగిరిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేశారు. తెనాలిలోని పలుచోట్ల బాణసంచా కాల్చారు. గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలేశారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిదబాబు ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు. బాణసంచా కాల్చి మిఠాయిలు పంచారు. చిలకలూరిపేటలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలేశారు. బైక్ ర్యాలీ చేయబోగా అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకుని స్టేషన్‌కు తరలించారు. మాచర్లలో బాణసంచా కాల్చారు. అమరావతిలో స్వీట్లు పంపిణీ చేశారు. విజయపురిసౌత్‌తో టిడిపి, జనసేన శ్రేణులు బాణసంచా కాల్చారు. పెదకూరపాడులో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దుగ్గిరాల, పొన్నూరు, క్రోసూరు తదితర మండలాల్లోనూ టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.

తాడేపల్లి రూరల్, పట్టణ ప్రాంతాల్లో సంబరాలు

కరువుపై గ్రామ స్థాయిలో పోరాటం

టిడిపి, జనసేన నేతల సమన్వయ కమిటీ సమావేశంలో నాయకుల ప్రకటన

అభివాదం చేస్తున్న టిడిపి, జనసేన నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో కరువు పరిస్థితులపై ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని టిడిపి,జనసేన నాయకులు విమర్శించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా తెలుగుదేశం జనసేన సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టిడిపి గుంటూరు జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. టిడిపి పరిశీలకుడుగా హాజరైన శాసనమండలి మాజీ చైర్మన్ యం.డి షరీఫ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో సంయుక్త పోరాటాలు చేయాలని సమావేశం నిర్ణయించిందన్నారు. వ్యవసాయ రంగాన్ని వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని కరువు తీవ్రంగా ఉన్నా ఒక్క ప్రాంతంలో కూడా మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పరిశీలించిన దాఖలాలు లేవన్నారు. నిత్యం రాజకీయపరమైన విమర్శలు తప్ప ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, రైతులకు ఓదార్పు ఇవ్వడంలో మంత్రులు దృష్టి సారించడంలేదన్నారు. రాష్ట్రంలో 60 శాతం ప్రజలు టిడిపి జనసేన పార్టీకి ఉన్నారన్నారు.. ప్రతిపక్ష ఓట్లు చీలకుండా నిర్ణయం తీసుకున్న జనసేన నాయకుడు పవన్ కల్యాణ్‌కు కతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి మాట్లాడుతూ టిడిపి జనసేన పొత్తుతో వైసిపికి ముచ్చెటమటలు పడుతున్నాయన్నారు. జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు ముత్తా శశిధర్ మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు అక్రమం, అన్యాయమని అన్నారు. చంద్రబాబు అరెస్టు జరిగిన రోజునుండి పవన్ కల్యాణ్‌ను కూడా పోలీసులు ఇబ్బంది పెట్టారన్నారు. వైసిపి ప్రభుత్వంపై ఇరుపార్టీలు నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షుడు జివి ఆంజనేయులు మాట్లాడుతూ టిడిపి జనసేన సమైక్య పోరాటాలు నిర్వహిచాలన్నారు. పల్నాడు జిల్లాలో మంచినీటి సామాన్య తీవ్రంగా ఉందన్నారు. రైతులు నీళ్ల అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన కలవకూడదని జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని అన్నారు. పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ ఓటర్ల నమోదులో అక్రమాలను ఇరు పార్టీల వారు పరిశీలించి అడ్డుకోవాలన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రాజధాని లేని రాష్ట్రంగా మార్చిన ఘనత జగన్‌కు దక్కిందన్నారు. వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ తీసుకురావటానికి పవన్ కళ్యాణ్ తెలుగుదేశంతో కలిశారన్నారు. మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ఓటమి ఖాయం అన్నారు. జనసేన తెలుగుదేశం కలిసి సమస్యలపై పోరాడాలన్నారు. గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఓటర్ల లిస్టులో అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. సమావేశంలో మాజీ ఎంపి శ్రీరాం మల్యాద్రి, మాజీ మంత్రి మాకినేని పెదరత్తయ్య, మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు యరపతినేని శ్రీనివాసరావు, బి.రామాంజనేయులు, నరేంద్రకుమార్, కొమ్మాలపాటి శ్రీధర్, నసీర్ అహ్మద్, కోవెలమూడి రవీంద్ర, వేగేసిన నరేంద్రవర్మ, జూలకంటి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సమస్యలు - పురుగుమందు తాగిన దంపతులు

- భర్త మృతి.. ప్రాణాలతో బయటపడ్డ భార్య
- చేబ్రోలులోని కొమ్మమూరు కాల్వ గట్టుపై ఘటన

ప్రజాశక్తి - చేబ్రోలు

ఆర్థిక సమస్యలతో దంపతులు ఆత్మ హత్య యత్నానికి పాల్పడిన ఘటనలో భర్త మృతి చెందగా, భార్యకు ప్రాణాలతో బయట పడింది. ఈ సంఘటన చేబ్రోలు గ్రామం కొమ్మమూరు కాలువ గట్టుపైన సోమవారం జరిగింది. దంపతులు వెంకట రమణ కాలనీ గుంటూరు ప్రాంతానికి చెందిన అత్తులూరి సాంబశివరావు, సుజాత లుగా గుర్తించారు. ఈ సంఘటనకు సంబం ధించి సీఐ రాంబాబు, తహశీల్దార్ కె వి.గోపాల కృష్ణ మంగళవారం మాట్లాడుతూ సాంబ శివరావు కార్పెంటర్ పనిచేసి జీవనం సాగి స్తుంటాడు. ఆర్థిక ఇబ్బం దులతో తీవ్ర మనస్థాపం చెందిన సాంబశివరావు దంప తులు ఆత్మహత్యకు పాల్ప డేందుకు గుం టూరు నుండి చేబ్రోలు గ్రామం కొమ్మ మూరు కెనాల్ వద్దకు పురుగు మందు డబ్బా లను వెంట తీసుకుని వచ్చారు. నల్గొండలో ఉంటున్న తమ పెద్ద కుమారుడికి ఫోన్ చేసి వారు ఆత్మహత్యకు పాల్పడుతున్నట్టు చెప్పారు. వెల్లలూరు లో ఉన్న తమ బంధు వులకు ఈ విషయాన్ని పెద్దకుమారుడు ఫోన్ ద్వారా చెప్పాడు. సాంబ శివరావు, సుజాత ఆచూకీ కోసం వారి బంధువులు ప్రయత్నించారు. పెద్ద కుమారుడు ద్వారా విషయం తెలుసు కున్న ఇతర వ్యక్తులు పొన్నూరు రూరల్ సిఐకి ఈ మేరకు సమాచారమివ్వడంతో అప్రమత్తమై, పోలీ సులతో కలిసి కాలువ గట్ట వద్ద వెతి కారు. గట్టుపై పడి ఉన్న సుజాత ప్రాణా పాయ స్థితిలో ఉండటం వారు గమనిం చారు. స్థానికుల సహాయంతో ప్రధాన రహదారి వరకు సుజాతను మోసుకుని వచ్చి 108 ద్వారా గుంటూరులోని లలిత ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. మహిళ పడి ఉన్న చోటుకు కొద్ది దూరంలో పురుగు మందుల డబ్బా ఉందని, భర్త కాలువలోకి పడిఉండ వచ్చనే అనుమానంతో అను మానంతో ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాన్ని పిలిపించినట్లు చెప్పారు. కాలువలో ఉన్న చెట్ల మధ్యలో చిక్కుకుపోయిన సాంబశివ రావు మృత దేహాన్ని మంగళవారం బయ టకు తీసినట్లు చెప్పారు. పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని సి ఐ, తహశీల్దార్ తెలిపారు. సాంబశివరావు దంపతులకు ఇద్దరు కుమారులు. రెండో కుమారుడు కూడా కార్పెంటర్ పని చేస్తుం టాడు. కార్పెంటర్ పని చేసే సమయంలో ఇద్దరికి జరిగిన ప్రమాదాల్లో వారి కాళ్ల దెబ్బతిన్నాయి. ఆప రేషన్ ఖర్చుల నిమిత్తం ఏడు నుండి ఎని మిది లక్షల రూపా యల వరకు అయిందని రెండో కుమారుడు హరీష్ తెలిపారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

రైలు ఢీ కొని గుర్తుతెలియన వ్యక్తి మృతి చెందిన ఘటన పట్ట ణంలోని ప్రజాశక్తి నగర్ సమీపంలో చోటుచేసు కుంది. రైల్వే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం గుర్తుతెలియని వ్యక్తిని జన్మ భూమి ఎక్స్‌ప్రెస్ రైలు ఢీ కొట్టిందని చెప్పారు. మృతుడి శరీరంపై మరి యమ్మ అనే పేరుతో ఉన్న పచ్చబొట్టు ఉందని, గుండుతో ఉన్న అతను బ్లూ కలర్ లుంగీ ధరించి ఉన్నట్లు చెప్పారు. మృతుడి వివరాలు తెలియలేదని, ఈ మేరకు కేసు నమోదు చేశామని అన్నారు. మృతదేమాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

యువకుడి హత్య

ప్రజాశక్తి-గుంటూరు సిటీ

యువకుడిని కత్తితో పొడిచి హత్య చేసిన సంఘటన మంగళవారం పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.సిఐ సుబ్బారావు తెలిపిన వివరాల ప్రకారం పొన్నూరు రోడ్డులోని గౌడాస్ కాలనీ నాలుగో లైన్ కు చెందిన సయ్యద్ మహబూబ్ (23) ను అదే కాలానికి చెందిన ఇఫ్రాన్ పొన్నూరు రోడ్ లోని నయారా పెట్రోల్ బంక్ సమీపంలో కత్తితో పొడిచి పారిపోయినట్లుగా తెలిపారు. సోమవారం మహబూబ్, ఇఫ్రాన్ లకు వారి ఇంటి వద్ద చిన్నపాటి గొడవ జరిగిందని తెలిసింది. ఆ సమ యంలో నీ అంత తెలుస్తానంటూ ఇఫ్రాన్ బెదిరిం చాడు. తల్లి రబియా బాచిరి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీ సులు తెలిపారు. మృతదేహాన్ని జిజిహెచ్‌కు తరలించారు.

తల్లి మందలించిందని యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-గుంటూరు సిటీ

తల్లి మందలించటంతో మనస్థాపానికి గురై యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మంగళవారం పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అమరావతి రోడ్డు నగరాలకు కు చెందిన శివరాత్రి శ్రీనివాస్ (22) సోమవారం అర్ధరాత్రి మద్యం తాగి ఇంటికి వచ్చాడు.మద్యం సేవిస్తే ఆరోగ్యం పాడవుతుందని తల్లి అంజమ్మ మందలించింది. అసలు మద్యం తాగాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని కొడుకును ప్రశ్నించింది. దీంతో మనస్థాపానికి గురైన శ్రీనివాస్, తాను టీ మాస్టర్ గా పనిచేస్తున్న లక్ష్మీపురం లోని టీ స్టాల్ వద్దకు వెళ్లి ఫ్యానుకు ఉరేసుకొని చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

3న నకరికల్లులో సీజ్ చేసిన వాహనాల వేలం

ప్రజాశక్తి-నకరికల్లు

నాటు సారా కేసులలో సీజ్ చేసిన వాహనాలను నవంబర్ మూడవ తేదీన ఉదయం 10 గంటలకు నకరికల్లు పోలీస్ స్టేషన్లో వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎస్పై బాలకృష్ణ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వేలంపాటలో రెండు ఆటోలు ఆరు, ద్విచక్ర వాహనాలు ఉన్నాయన్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు రూ.2,000 డిపాజిట్ చేసి వారి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.

జూదరులు అరెస్ట్

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్: సత్తెనపల్లి మండలం లక్కరాజు గార్లపాడులో పేకాట ఆడుతున్న సమాచారం మేరకు దాడి చేసి నలు గురు జూద రులను మంగళవారం అరెస్టు చేసినట్లు సత్తెనపల్లి రూరల్ ఎస్ఐ అమినుద్దీన్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 8500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

IN THE HONOURABLE COURT OF THE IV ADDITIONAL JUDGE CUM MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT VISAKHAPATNAM
M.O.P.544/2022

Between :
Rayaprolu Ramalakshmi and others ...**Petitioners**
And:
Dhanavathu Saida and others ...**Respondents**

To
2ND RESPONDENT
Katakamsetty Ankamma Rao, S/o.Chenchaiah, Hindu, age not known to the petitioners, but major, residing at D.No.8-12-87, 9/2nd Line, Nehru Nagar, Guntur-522 001, Owner of Lorry bearing Registration No.AP 07 TH 7569

NOTICE

Please, take notice that the above named petitioners filed the above numbered case against the respondents 1 to 3 for grant of compensation for the death of Rayaprolu Venkatesam in a motor road accident and the same was posted to **17-11-2023** for your appearance either in person by an authorized representative **at 10.30 A.M.** before the Honourable IV Additional District Judge cum M.A.C.T. at Visakhapatnam, failing which the matter will be decided in your absence.

(As per the order of the Honourable IV Additional District Judge Court cum MACT at Visakhapatnam)
Sri CHITTELLA RAVI, Advocate
Flat No.202, 2nd Floor New Vinayaka Residency, MIG-166/12, Sector-12
M.V.P. Colony, Visakhapatnam-17
Cell No.8985370787, 7569071237

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE :: TENALI
E.P. No. 42/2020
in Disputes No. 22 / 2014

Between :
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Station Road, Tenali .... Decree Holder
And
Mrs. A.Kalyani and Others .... J.Dr.'s
JDr-4 :
Mr. Kristaparapu Adinarayana S/o Kotaiah, Deputy Civil Surgeon, Dy. R.M.O., Employee Code. 0606981, Government General Hospital, Guntur PO & Dist.

Whereas the above named E.P. filed the above E.P. against you for recovery of a sum of Rs. 4,85,138/-. That you are hereby required to appear before the Principal Junior Civil Judge, Tenali on 10-11-2023 at 10.30 a.m. either personally or through an Advocate and file your defance / objections if any. Failing which the matter will be determined in your absence.

(By order of the Principal Junior Civil Judge, Tenali)
B.M.S.D. PRASAD,
Advocate, Tenali.

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 38,156
మిర్చి ఎగుమతి	: 35,429
మిర్చి నిల్వ	: 12,497

మిర్చి ధరలు

రూపాయలలో

334	10,000 - 23,300
నెం.5	12,500 - 21,000
273	20,500 - 20,500
341	12,000 - 22,000
4884	17,000 -19,500
సూపర్ 10	11,500- 11,500
నాన్ ఎసి	
తేజ	10,000 - 24,800
బడిగి	10,000 - 26,000
దేవనూరు డీలక్స్	12,300 - 22,000
తాలుకాయలు	6,000 -14,500
ఎసి	
334	13,000 - 23,500
నెం.5	20,000 - 20,000
341	17,500 - 21,500
4884	11,500 - 22,000
సూపర్ 10	20,500- 20,500
తేజ	12,000 - 24,800
బడిగి	12,000 - 25,500
దేవనూరు డీలక్స్	18,000 - 22,000
తాలుకాయలు	6,000 -13,000

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు : నరసరావుపేట
క్రెడిటార్ : ఐ.పి. నెం. 68/2023

బిట్వీన్ :
చిమట శ్రీనివాసరావు ... పిటీషనర్ / క్రెడిటర్
వర్సెస్
తెల్లగోర్ల పిచ్చయ్య మరియు 7 మంది ... రెస్పాండెంట్స్
టు :
1) తెల్లగోర్ల పిచ్చయ్య S/o అక్కయ్య R/o 2-83
2) తెల్లగోర్ల శ్రీనివాసరావు, S/o అక్కయ్య R/o 2-83/A
3) తెల్లగోర్ల ప్రియాంక, W/o శివప్రసాద్ R/o 8-47
4) తెల్లగోర్ల వీరాంజనేయులు S/o పిచ్చయ్య R/o 2-83
5) తెల్లగోర్ల పెద్ద సింగరయ్య S/o అక్కయ్య R/o 2-82
6) తెల్లగోర్ల అక్కయ్యS/o సింగరయ్య R/o 2-82
7) తెల్లగోర్ల పిచ్చమ్మ W/o సింగరయ్య (లేటు) R/o 11-28/3-69, రామిరెడ్డిపేట, నరసరావుపేట.
8) తెల్లగోర్ల వంశీలాల్ సాయిచైతన్యయాదవ్ S/o సింగరయ్య (లేటు) R/o 11-28/3-69

పై రెస్పాండెంట్లు 1 నుండి 6 వార్లుకు రామాలయం దగ్గర, ఇనుమేళ్ళ గ్రామము, ఈపూరు మండలం, పల్నాడుజిల్లా. వినుకొండ జెసిజెసి చెందిన వారును, పై రెస్పాండెంట్లు 7 మరియు 8 వారలు రామిరెడ్డిపేట, నరసరావుపేట, పల్నాడుజిల్లా మరియు నరరావుపేట జె.సి.జె.సి.కి చెందిన వారు.

పై నెంబరు ఐ.పి.లో పిటీషనర్‌కు 1వ రెస్పాండెంట్ బాకీదారుగా వుండి ఎగ్గొట్టే నిమిత్తం తన పూర్వార్జితపు ఆస్తులను రెస్పాండెంట్ 2 టు 8 వార్లకు బుద్ధి పూర్వకంగా బదలాయించి దివాలా కాపీ ఫైల్ చేసినందువలన ఇంకా ఎవరికైనా బాకీలు వున్న యెడల పై పిటీషన్ వాయిదా ది.14-11-2023వ తేదీన అయివున్నది. కావున మీకు ఏమైనా అభ్యంతరాలు వున్నచో మీరు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో ఉదయం 10-30 గం.లకు హాజరయి అభ్యంతరములు తెలుపగలరు. లేనిచో పిటీషన్ విచారించి కోర్టువారు తగిన తీర్పు ఇవ్వగలరు.

వాయిదాతేది : 14-11-2023
ఉదయం : 10-30 గం.లకు

ఇట్లు
దాసరి ఉదయశ్రీ,
అడ్వకేట్, నరసరావుపేట.

NOTICE
IN THE COURT OF THE HON'BLE V ADDL.DIST. JUDGE::GUNTUR
I.A.No:269/2022 in M.V.O.P.No: 1291 / 2017

Between:
Gollapalli Nagendram and Others ... Petitioners
And
Bellamkonda Vijay Ram & Others ...Respondents

To,
R-1: Bellamkonda Vijay Ram, S/o.Madhusudhana Rao, (Owner of the Motor Cycle AP 07 CH 1686), D.No:1-8-18/3A, Main Road, Gujjanagundla, Guntur.
R-3: Janjanam Bharath Kumar, S/o. Srinivas, D.No:8-3-22/A, Near Rama Mandhiram, Butchaiah Thota, Guntur City & Dist. (Driver of Motor Cycle AP 07 CH 1686)

పై నెంబరు O.P లోని ఐ.ఎలో 1 & 3 వ రెస్పాండెంట్స్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:15-11-2023 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:15-11-2023

కటకంశెట్టి శివ ప్రసాద్,
పిటీషనర్లు తరపు అడ్వకేట్, గుంటూరు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE FAMILY COURT JUDGE CUM XII ADDL. DIST. JUDGE:: GUNTUR
M.V.O.P.No: 122 / 2022

Between:
Bhupathi Sambrajyam and Others ... Petitioners
And
Yenduri Gokulu & Others ... Respondents

To,
R-1: Yenduri Gokulu,S/o.Uma Maheswara Rao, Flat No:402, Sabarigiri Towers, Ramireddy Peta, Narasaraopet, Guntur Dist.Presently Palnadu Dist.
(Owner of the APSRTC Hire bus bearing No:AP 07 TA 5751)

పై నెంబరు O.P లోని పిటీషనర్లు యాక్సిడెంటుకు నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు O.P లో 1వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:04-01-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 04-01-2024

ఏ.ఆర్.శ్రీనివాస మూర్తి ,
పిటీషనర్లు తరపు అడ్వకేట్, గుంటూరు.

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు : నరసరావుపేట
క్రెడిటార్ : ఐ.పి. నెం. 66/2023

బిట్వీన్ :
చిమట శ్రీనివాసరావు ... పిటీషనర్ / క్రెడిటర్
వర్సెస్
తెల్లగోర్ల రమేష్ మరియు 8 మంది ... రెస్పాండెంట్స్
టు :
1) తెల్లగోర్ల రమేష్, S/o పెద్ద సింగరయ్య R/o 2-82
2) తెల్లగోర్ల శ్రీనివాసరావు, S/o అక్కయ్య R/o 2-83/A
3) తెల్లగోర్ల ప్రియాంక, W/o శివప్రసాద్ R/o 8-47
4) తెల్లగోర్ల వీరాంజనేయులు S/o పిచ్చయ్య R/o 2-83
5) తెల్లగోర్ల పెద్ద సింగరయ్య S/o అక్కయ్య R/o 2-82
6) తెల్లగోర్ల అక్కయ్యS/o సింగరయ్య R/o 2-82
7) తెల్లగోర్ల పిచ్చమ్మ W/o సింగరయ్య (లేటు) R/o 11-28/3-69, రామిరెడ్డిపేట, నరసరావుపేట.
8) తెల్లగోర్ల వంశీలాల్ సాయిచైతన్యయాదవ్ S/o సింగరయ్య (లేటు) R/o 11-28/3-69
9) తెల్లగోర్ల పిచ్చయ్య S/o అక్కయ్య R/o 2-83

పై రెస్పాండెంట్లు 1 నుండి 6 మరియు 9వ వార్లు రామాలయం దగ్గర, ఇనుమేళ్ళ గ్రామము, ఈపూరు మండలం, పల్నాడుజిల్లా. వినుకొండ జెసిజెసి చెందిన వారును, పై రెస్పాండెంట్లు 7 మరియు 8 వారలు రామిరెడ్డిపేట, నరసరావుపేట, పల్నాడుజిల్లా మరియు నరరావుపేట జె.సి.జె.సి.కి చెందిన వారు.

పై నెంబరు ఐ.పి.లో పిటీషనర్‌కు 1వ రెస్పాండెంట్ బాకీదారుగా వుండి ఎగ్గొట్టే నిమిత్తం తన పూర్వార్జితపు ఆస్తులను 5వ రెస్పాండెంట్ ద్వారా రెస్పాండెంట్ 2 టు 4 మరియు 6 టు 9 వారలకు బదలాయించి దివాలా కాపీ ఫైల్ చేసినందు వలన ఇంకా ఎవరికైనా బాకీలు వున్న యెడల పై పిటీషన్ వాయిదా ది.2-11-2023వ తేదీన అయివున్నది. కావున మీకు ఏమైనా అభ్యంతరాలు వున్నచో మీరు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో ఉదయం 10-30 గం.లకు హాజరయి అభ్యంతరములు తెలుపగలరు. లేనిచో పిటీషన్ విచారించి కోర్టువారు తగిన తీర్పు ఇవ్వగలరు.

వాయిదాతేది : 2-11-2023
ఉదయం : 10-30 గం.లకు

ఇట్లు
దాసరి ఉదయశ్రీ,
అడ్వకేట్, నరసరావుపేట.

జిల్లా సరిహద్దు బోర్డులు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

హద్దుల బోర్డులను 10 నాటికి ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర, జిల్లా, మండల హద్దులు చూపే సైన్ బోర్డులను ఈ నెల 10వ తేదీ నాటికి ఏర్పాటు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని మండల ప్రత్యేకాధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో మండల అధికారులతో ఏర్పాటు చేసిన బృందం, జిల్లా స్థాయిలో రెవెన్యూ డివిజినల్ అధికారుల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన బృందం, రాష్ట్ర హద్దుల్లో ఆ జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బృందం ప్రత్యేక శ్రద్ధ కనపరచి బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. మండల స్థాయిలో ఏర్పాటు చేయాల్సిన బోర్డులను త్వరితగతిన గుర్తించాలని, అంతర జిల్లా బోర్డులు 22 గుర్తించామని చెప్పారు. రాష్ట్ర హద్దుల కోసం 5 బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో రాజ్యాంగ పీఠిక, ప్రాథమిక హక్కులను సూచించేలా ఫ్లెక్సీలను నిర్దిష్ట సైజుల్లో ఏర్పాటు చేయించాలని ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీని ఆదేశించారు. సమీక్షలో ఆర్‌డిఒలు శేషిరెడ్డి, రాజకుమారి, రమాకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

భూములు కోల్పోతున్న రైతులతో సమావేశం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

కొండమోడు-పేరేచర్ల జాతీయ రహదారి 167 ఏజీ నిర్మాణంలో భూములు కోల్పోతున్న మాదల,ఇరుకుపాలెం గ్రామాలకు చెందిన రైతులు నవంబరు 3 వతేది శుక్రవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ పల్నాడు ఆధ్వర్యంలో జరిగే అవార్డు ఎంకెవ్వయిరీ వినతులు, పరిష్కార మార్గాలు కార్యక్రమానికి హాజరు కాగలరనీ తహశీల్దార్ భవానీ శంకర్ తెలిపారు.రైతుల తరపు సంబంధించి ప్రతినిధులు, ఆసక్తి గల వ్యక్తులు,లీగల్ ప్రతినిధులు కూడా పాల్గొనవచ్చనీ తెలిపారు.అదేవిధంగా, జాయింట్ కలెక్టర్ సమావేశంలో పాల్గొన్నే రైతులు భూములకు సంబంధించి ఒరిజినల్ డాక్యుమెంట్ల నకలు,భూమి పట్టాదారు పాసుపుస్తకం నకలు,టైటిల్ డీడ్,ఇతరత్రా ధవపత్రాలు తీసుకుని రావాలనీ తెలిపారు.జాతీయ రహదారి వెంబడి 143 మంది రైతులకు మరియు పట్టాదారులకు సంబంధించి భూముల కోల్పోతున్న రైతులను గుర్తించినట్లు తెలిపారు.

శ్రీ అనంత లక్ష్మి స్పిన్నింగ్ మిల్స్‌కు ప్రతిష్టాత్మక అవార్డు

ప్రజాశక్తి - యడ్లపాడు

శ్రీ అనంత లక్ష్మి స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ప్రతిష్టాత్మక 'ఇండియా ఎస్ఎంఇ 100' అవార్డును అందుకున్నారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సామినేని ఫణి కుమార్ ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ అవార్డ్‌ను అందుకున్నారు. దేశవ్యాప్తంగా 31,842 దరఖాస్తులు రాగా ఎల్ఎఎల్ఎస్ఎం వారు టాప్ 100లో నిలిచి ఈ అవార్డును దక్కించుకున్నారని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సామినేని కోటేశ్వరరావు తెలిపారు. ఎల్ఎఎల్ఎస్ఎం మన రాష్ట్రతంనుంచి ఈ అవార్డును అందుకున్న ఏకైక కంపెనీ కావడం గమనార్హం.

కరువు నివారణ చర్యలు చేపట్టని ప్రభుత్వాలు

- ప్రజారక్షణ భేరీ బస్సు యాత్రను జయప్రదం చేయండి
- 8న చిలకలూరిపేటలో బహిరంగసభ
- పలుచోట్ల సిపిఎం శ్రేణుల ప్రచారం

సాతులూరులో మాట్లాడుతున్న వై రాధాకృష్ణ

ప్రజాశక్తి-నాదెండ్ల

ప్రజా రక్షణ భేరీ బస్సు యాత్ర ను జయప్రదం చేయా లని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. రాధాకృష్ణ మంగళవారం పిలుపు నిచ్చారు. నవంబర్ 8వ తేదీ ఉదయం 9 గంటలకు చిలకలూరిపేట కళామందిర్ సెంటర్ లో బహిరంగసభ జరుగుతుంది. మంగళవారం నాదెండ్ల,తూబాడు, గొరిజ వోలు, సంక్రాంతిపాడు, చిరుమామిళ్ల, చందవరం, సాతులూరు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాసమస్యలే ప్రధాన ఎజండాగా, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం 30 అంశాలతో ప్రజా ప్రణాళిక ను రూపొందించడం జరిగినట్లు చెప్పారు. ప్రణాళిక అమలు కోసం ప్రజలను సమీకరించి పోరాటం నిర్వహిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను అమలుచేకుండా రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని, విద్యుత్ సం స్కరణల ను తీసుకొచ్చి వినియోగ దారుల పై చార్జీల బారాన్ని పెంచిందని విమర్శించారు.. స్మార్ట్ మీటర్లు, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్ల గురించి ప్రస్తావించారు. కరువు నివారణ చర్యలు తీసుకోకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అనానరు. ఎన్‌డి కూటమికి వ్యతిరేకంగా అన్ని రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీలు పోరాడు తుంటే మనరాష్ట్రంలోని అధికార వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు బిజెపికి వంతపాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను పోరాటం ద్వారానే తిప్పి కొట్టగలమని అన్నారు.మతోన్మాదానికి , కార్పోరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరా టాలలో సిపిఎం ముందుండి పోరాడు తుందని, ఆ పోరాటాలలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రచార యాత్ర లో సిపిఎం నాయకులు తోకల కోటేశ్వరరావు , పేరుబోయిన వెంక టేశ్వర్లు , జరుగుల శంకరరావు , ఆలోకం సుబ్బారావు, కారుచోల రోశయ్య, విల్సన్ , పి. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నకరికల్లు మండలం దేచవరంలో ప్రచార నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-నకరికల్లు

నిత్యావసర ధరలు ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా సిపిఎం నాయకురాలు డి.శివకుమారి అన్నారు. మండలంలోని దేచవరంలో మంగళవారం ప్రజా రక్షణ భేరి ప్రచార యాత్ర రెండో రోజు కొనసాగింది. సిపిఎం నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొడుతోందని, దేశ ప్రజల సహజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతోందని అన్నారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు అనుముల లక్ష్మీశ్వర్ రెడ్డి, మండల కార్యదర్శి గాడిద మల్ల పిచ్చా రావు, ఈ ఊరి లక్ష్మారెడ్డి, గుంజి ఏడుకొండలు, ఆవుల వెంకటేశ్వర్లు, ఎస్ రామాంజి నాయక్, చట్టు కోటేశ్వర రావు, గోదా వెంకటరమణ పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు పరిరక్షణ, కడప స్టీల్ పరిశ్రమ కోసం

8న రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విశాఖ ఉక్కు పరిరక్షణ కడప ఉక్కు పరిశ్రమ సాధన కోసం విద్యార్థి యువజన నిరుద్యోగ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 8న నిర్వహించనున్న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శిలు కె.సాయికుమార్, ఆంజనేయరాజు లు పిలుపు నిచ్చారు. స్థానిక పల్నాడు విజ్ఞాన కేంద్రంలో మంగళవారం వారు మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమ ఏర్పా టుకు ఆయా ప్రభుత్వాలు ఇప్పటికి రెండుసార్లు శంకు స్థాపనలు చేశాయని, పనులు మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు సాగలేదని విమర్శించారు. దశాబ్ద కాలంగా రాష్ట్ర యువత , ప్రజల చిరకాల వాంఛగా కడప ఉక్కు పరిశ్రమ కలగానే మిగిలిపోయిందన్నారు. కడప ఉక్కు పరిశ్రమకు సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శిలాఫలకాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు వలన ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రాష్ట్రంలో డిగ్రీ, ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులు రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు లేక తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు వంటి ఇతర రాష్ట్రాలకు వెళుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడం ద్వారా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త పరిశ్రమలు స్థాపించాల్సిన ప్రభుత్వం ఉన్న పరిశ్రమలను కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా కట్టబెడుతూ యువత భవిష్యత్తును అంధకారం చేస్తుందన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఖండిస్తున్నట్లు చెప్పారు. విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, ఉక్కు పరిశ్రమలు ప్రభుత్వ రంగంగానే నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 8న నిర్వహించనున్న బంద్ లో విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

మండలపరిషత్ సమావేశం లో మాట్లాడుతున్న తఈఈ మురళీధర్

డెంగీ నివారణ చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం చేపడు తున్న సంక్షేమ కార్యక్రమాలు సమర్ధవంతంగా అధికారులు అమలు చేయాలని సత్తెనపల్లి ఎంపీపీ యలవర్తిపాటి షేక్ జైబూన్ బీ అన్నారు.సత్తెనపల్లి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షురాలు షేక్ జైబున్ బీ అధ్యక్షతన మంగళవారం జరిగింది. అసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ చలికాలం లో డెంగీ వ్యాధి ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది, పంచాయతీ అధికారులు తగు నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు కళ్ళం విజయ భాస్కర్ రెడ్డి, ఎంపిడిఓ జీ వీ సత్యనారాయణ,పంచాయతీ రాజ్ విస్తరణ అధికారి దయాసాగర్ మాట్లాడారు. గ్రామాల్లో కమ్యూనిటీ సోక్ పిట్స్ నిర్మాణాలను చేపట్టాలని కోరారు. కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు రావట్లేదు

కౌన్సిల్ సమావేశంలో సభ్యులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ : కొన్ని వార్డులలో తాగునీరు సరిగా రావడం లేదని, ఒకవేళ వచ్చినా తాగునీరు వాసన వస్తున్నాయని, పరిశుభ్రమైన నీటిని సరఫరా చేయాలని 2వవార్డు మున్సిపల్ కౌన్సిలర్ క్కొక్కొర శ్రీను అన్నారు. మంగళవారం పట్ట ణంలోని మున్సిపల్ కార్యలయంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు అజెండాలోని అంశాలను కౌన్సిల్ సభ్యులకు చదివి వినిపించారు. అనంతరం కౌన్సిలర్ క్కొక్కొర శ్రీను మాట్లడుతూ నీటి పన్ను వసూలు చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. తాగునీరు, ప్రధాన రహదారిపై పూర్తి చేయాల్సిన రోడ్డు నిర్మాణం గురించి చర్చించారు. పట్టణంలోని ఇంటర్‌నెట్, కేబుల్ నెటవర్క్ వాళ్ళు విద్యుత్ స్థంబాలపై ఇష్టానుసారంగా కేబుల్స్ ఏర్పాటు చేస్తున్నారని దీనివల్ల మున్సిపల్‌టికి సంభందించిన విద్యుదీపాలు, విద్యుత్ తీగలు పాడైపోతున్నాయని తెలిపారు. దీనిపై కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లడూతూ నీరు డెడ్ స్టోరేజ్‌లో ఉన్నందున నీటి సరఫరాలో ఇబ్బందులు వచ్చాయని, కొత్తగా ఏర్పాటు చేసిన పైపు లైన్లు కాబట్టి నీరు కొద్దికాలం పాటు వాసన వస్తాయని తెలిపారు. నీటిలో క్లోరిన్ కలుపుతున్నామని,ప్యూరిఫైర్ చేసి మంచినీరు సరఫరా చేస్తున్నామని అన్నారు. ప్రధాన రహదారి విషయంపై సంభదిత కాంట్రాక్టర్‌ను సంప్ర దించామని మరో వారంలో ప్రధాన రహదారి నిర్మాణాన్ని ప్రారంభించి పూర్తి చేస్తామని చెప్పారు. మున్సిపల్ స్థంభాలపై కేబుల్, ఇతరులు వేస్తున్న తీగల గురించి గతంలో కూడ చర్చలు జరిగాయని, ఈ విషయం రాష్ట్ర వ్యాప్తంగా ఉందని అన్నారు. ఈ విషయం మన మున్సిపాలిటికి చెందిన విషయం కాదని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయమని తెలియజేశారు. 9వ వార్డు కౌన్సిలర్ మాదాల కిరణ్ మాట్లడుతూ పట్టణంలో కోతులు,కుక్కల బెడద ఎక్కువుగా ఉందని పాఠశాలల వద్ద పిల్లలకి చాలా ఇబ్బందిగా ఉంటుందని ప్రజలపై దాడులు చేస్తున్నాయని సమస్య తీవ్రంగా ఉందని వెంటనే పరిష్క రించాలని తెలియజేశారు పట్టణంలోని గంగమ్మగుడి, అంజిరెడ్డి వైద్యశాల వద్ద ప్రధాన రహదారికి అప్రోచ్ రోడ్డ ఏర్పాటు చేయాలని కోరారు.స్పందించిన కమిషనర్ పట్టణంలో కోతులు,కుక్కల బెడద ఎక్కువుగా ఉన్న విషయం తమ దృష్టికి వచ్చిందని త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. కుక్కలను పట్టుకుని అవి కరవకుండా లేదా కరిచినా ర్యాబిస్ వ్యాధి రాకుండా ఇంజక్షన్‌లు మాత్రం ఇవ్వగలమని తెలిపారు. అజెండాలోని అంశాలను మున్సిపల్ చైర్మన్ సుబ్బారావు , కౌన్సిల్ సభ్యులు అమోదించారు.

తుళ్లూరు మండలం..

తాడేపల్లి పట్టణంలో..

సిపిఎం ప్రజారక్షణ భేరిని జయప్రదం చేయండి

మంచికలపూడిలో మాట్లాడుతున్న ఈమని అప్పారావు

ప్రజాశక్తి - దుగ్గిరాల

లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ, అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర రాయలసీమ నుండి బయలుదేరి మంగళగిరికి 9న వస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇ.అప్పారావు తెలిపారు. బస్సు యాత్రతోపాటు 15న విజయవాడలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ మేరకు మండలంలోని మంచికలపూడిలో మంగళవారం ప్రచారం చేయగా అప్పారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసిందని ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు నిధులు, రాజధాని నిర్మాణానికి నిధులు, కేంద్ర విద్యా సంస్థలు, కడప స్టీల్ ఫ్యాక్టరీ, విశాఖ రైల్వే జోన్ లాంటివి ఇవ్వకుండా తీవ్రమైన అన్యాయం చేసిందని విమర్శించారు. ప్రజాస్వామ్య హక్కులు లేకుండా చేస్తోందని, మతకలహాలు సృష్టిస్తూ దేశ ఐక్యతకు విఘాతం కలిగిస్తోందని తెలిపారు. ప్రశ్నించే వారిని దేశద్రోహులుగా ముద్ర వేస్తోందని విమర్శించారు మరోవైపు నిత్యావసర సరుకులు ధరలు పెరిగి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, గ్రామాల్లో పనుల్లేక అవస్థ పడుతున్నారని చెప్పారు. ఇదే క్రమంలో రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ భారాలు వేసిందని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నాయని విమర్శించారు. రేవేంద్రపాడులో మద్రాస్ కాల్వపై ఉన్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలిపోతుందోనని ప్రజల ఆందోళన చెందుతున్నారని, ఈ విషయాన్ని తాము అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ సమస్యలపై సిపిఎం నిర్వహించే పోరాటాల్లో ప్రజలు కలిసి రావాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జె.బాలరాజు, నాయకులు వై.బ్రహ్మేశ్వరరావు, ఎ.పాములు, వై.కొండలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

ఈ నెల 15న విజయవాడలో జరిగే సిపిఎం ప్రజారక్షణ భేరి సభను జయప్రదం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, నాయకులు వి.దుర్గారావు పిలుపునిచ్చారు. పట్టణంలోని నులకపేటలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎ.శౌరిబర్తులం, వి.శాస్త్రి, ఎన్.దుర్గారావు, తులసమ్మ, సుశీల పాల్గొన్నారు.

మేడికొండూరు మండలంలో..

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని జమ్మికుంటపాలెం, భీమినేనివారి పాలెంలో కరపత్రాల పంపిణీ ద్వారా ప్రచారం చేశారు. బి.రామకృష్ణ, ఎస్కే షరీఫ్, పి.నాగేశ్వరరావు, వై.సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధానిలోని మందడంలో ప్రచారం నిర్వహించగా సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి మాట్లాడారు. నాయకులు వి.వెంకటేశ్వరరావు, కె.ఆంజనేయులు, వై.శ్రీనివాసరావు, పి.బాబురావు, సిహెచ్ నందజీ, ఎం.నాగరాజు, పి.వెంకటేష్, జి.ఆంజనేయులు, షేక్ సుభాని, వెంకటేశ్వరరావు, సిహెచ్ కృష్ణారావు పాల్గొన్నారు.

ఢిల్లీలో పరేడ్‌కు వాలంటీర్ల ఎంపికలు

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్ : వచ్చే ఏడాది ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవాల్లో పరేడ్ నిర్వహించడానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల జోనల్ స్థాయి ఎంపికలు నేటి నుండి 10వ తేదీ వరకూ కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ పి.అశోక్‌రెడ్డి మంగళవారం తెలిపారు. వెస్ట్ జోన్ నుండి ప్రీ పరేడ్ ఎంపికలకు ఆరు రాష్ట్రాల నుండి 200 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొంటారని, వివిధ పరీక్షలు నిర్వహించి 40 మందిని ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. ఎపి నుండి 44 మంది, తెలంగాణా నుండి 30 మంది, గుజరాత్ నుండి 42 మంది, గోవా నుండి ఆరుగురు , దమన్ డయ్యు నుండి నలుగురు, మహారాష్ట్ర నుండి 74 మంది కెఎల్ యుకు వస్తున్నారని తెలిపారు. జోనల్ స్థాయి పరీక్షల అనంతరం ఎపి నుండి 10 మందిని ఎంపిక చేసి ఢిల్లీ పరేడ్‌కు పంపుతామని పేర్కొన్నారు.

రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే సహించం : మంత్రి రాంబాబు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

చంద్రబాబు అవినీతి చేయలేదని భావించి హైకోర్టు బెయిల్ మంజూరు చేయలేదని, కేవలం ఆరోగ్య కారణాల వల్లే ఇచ్చిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. గుంటూరులోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కంటి ఆపరేషన్ చేయించుకోవాలని అభ్యర్థిస్తే బెయిల్ ఇచ్చారని గుర్తు చేశారు. నవంబరు 28 సాయంత్రం చంద్రబాబు తిరిగి జైలుకు వెళ్లాల్సి వుంటుందన్నారు. టిడిపి నాయకులు రెచ్చగొట్టేలా మాట్లాడటం సరికాదని, కోర్టు వ్యవహారాలను సిఎం జగన్‌కు ముడిపెట్టి మాట్లాడితే సహించబోమని అన్నారు. చంద్రబాబుపై స్కిల్ డెవలప్‌మెంట్ కేసు కొట్టేస్తే ఆయన గెలిచినట్టే కానీ బెయిల్ వస్తే సంబరాలు చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణాలో టిడిపి జెండా పీకేసినట్టే ఎపిలో కూడా జెండా పీకేయడం ఖాయమన్నారు. తెలంగాణలో ఇతర పార్టీల కోసం సొంత పార్టీని తాకట్టుపెట్టుకున్న ఘనత చంద్రబాబుకు దక్కిందని, తెలంగాణ టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌కు చంద్రబాబు నైజం ఇప్పటికి తెలిసిందని అన్నారు. నమ్ముకున్న వారిని ఎవరికైనా చంద్రబాబు అలాగే వెన్నుపోటు తప్పదన్నారు. రాష్ట్రంలో కూడా చంద్రబాబు, లోకేష్ కలిసి టిడిపిని చంపేస్తారని వ్యాఖ్యానించారు. ప్రజల విశ్వాసం కోల్పోయిన చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదన్నారు. నిజం ఇంకా గెలవలేదని, కేసు దర్యాప్తు కొనసాగుతోందని చెప్పారు.

భవనాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణ పనులు వేగవంతం చేసి లక్ష్యాలను గడువులోపు పూర్తి చేయాలని పంచాయితీరాజ్ శాఖాధికారులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం, హౌసింగ్ కాలనీలలో ఆర్చీల నిర్మాణం, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం క్రింద మంజూరైన నిర్మాణ పనుల పురోగతిపై పంచాయితీ ఇంజినీర్లతో మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. 349 ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకుగాను 203 భవనాల నిర్మాణాలు పూర్తిచేసి సంబంధిత శాఖలకు ఇప్పటికే అందించినట్లు చెప్పారు. మిగిలిన భవన నిర్మాణాల పనులు వివిధ దశల్లో ఉన్నందున వీటిపై ప్రత్యేక దష్టి కేంద్రీకరించి పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం క్రింద మంజూరు చేసిన 278 పనులలో 29 పనులు ఇంకా ప్రారంభించలేదన్నారు. వీటికి సంబంధించి వెంటనే గ్రౌన్డింగ్ పనులు చేపట్టాలని, పురోగతిలో ఉన్న 123 పనులకు సంబంధించి తేదీల వారీగా లక్ష్యాలను రూపొందించి గురువారం లోపు వివరాలను అందించాలని ఆదేశించారు. జగనన్న కాలనీల్లో కాలనీలలో 84 ఆర్చీల నిర్మాణానికి టెండర్లను పిలిచి పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పురోగతిలో ఉన్న 11 ఆర్చీలను వెంటనే పూర్తి చేయాలన్నారు. సమావేశంలో పంచాయితీరాజ్ సూపరింటెండెంట్ ఇంజినీర్ బ్రహ్మయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు రమేష్, ముత్యంబాబు, డిప్యూటీ, అసిస్టెంట్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

జల్‌జీవన్‌మిషన్‌పై కలెక్టర్ సమీక్ష

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ, గుంటూరు శాఖకు సంబందించిన జల్ జీవన్ మిషన్ పనుల యొక్క పురోగతిని ఇంజినీర్లతో కలెక్టర్ సమీక్షించారు. నీటి సమస్యను పరిష్కరించి ప్రతి ఇంటికి నీటి కుళాయిని అందించాలన్నారు. టెండర్‌కు రాని పనులను టెండర్లు పిలిచి త్వరితగతిన నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ సురేష్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

జూడో పోటీల్లో ఇంటెల్ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - మేడికొండూరు

లక్ష్యం దిశగా క్రీడాకారులు కష్టపడి ఇష్టంతో ఆడాలని ఇంటెల్ హైస్కూల్ డైరెక్టర్ డాక్టర్ కోనూరి జయకుమార్ అన్నారు. రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో ప్రతిభ కనబరిచిన అభిరాం సాయి అభినందన సభ పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జయకుమార్ మాట్లాడుతూ నెల 28, 29, 30 తేదీల్లో అనంతపురం జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి జూడో పోటీల్లో అండర్-17 విభాగం 60 కేజీలలో ఇంటెల్ హైస్కూల్‌కు చెందిన అభిరాం సాయి తృతీయ స్థానం సాధించినట్లు చెప్పారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ కోనూరి రాణి జయకుమార్ మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో పిఇటి షేక్ రన్ను హుస్సేన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు టిఫిన్ బండి, ఇస్త్రీ బండి, బడ్డీ కొట్లు అందజేస్తున్న కాట్రగడ్డ మధుసూదనరావు తదితరులు

వృత్తిదారులకు బండ్లు, బడ్డీకొట్లు అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ స్ఫూర్తితో వడ్డేశ్వరంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదనరావు గ్రామంలోని పలువురు వత్తిదారులకు బండ్లు అందజేశారు. గ్రామానికి చెందిన చావలి శ్రీనివాసరావుకు ఇస్త్రీ బండి, జానం యుగంధర్‌కు టిఫిన్ బండి, అధికారి సుజాతకు బడ్డీ కొట్టు, వడ్డేశ్వరం మరియమ్మకు టిఫిన్ బండిని అందజేశారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు ఇ.బాబు, ప్రధాన కార్యదర్శి ఎం.సుబ్రహ్మణ్యం, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు కె.రాజశేఖర్‌రెడ్డి, తెలుగు మహిళ అధ్యక్షులు బి.కృష్ణమందన, తెలుగు యువత నాయకులు ఎస్కే నాగూర్‌వలి, వి.అబ్రహం, సిహెచ్.సురేష్, వి.భీముడు, పి.కరీమున్నీసా పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను వెంటనే నిలుపుదల చేయాలని ఇందుకు ప్రపంచ దేశాలు కృషి చేయాలని గుంటూరు అంబేద్కర్ భవన్‌లో మంగళవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు డిమాండ్ చేశారు. సమావేశానికి ఎన్.క్రాంతి కుమార్ అధ్యక్షత వహించారు. విరసం నాయకులు సిఎస్ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ఇజ్రాయిల్ దాడులు అత్యంత పాశవికంగా ఉన్నాయన్నారు. పసిపిల్లలు, మహిళలు అనే తేడా లేకుండా వేలమంది నిత్యం నరమేథం కొనసాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా అండదండలతో బరితెగించిన ఇజ్రాయిల్ ముప్పేట దాడులతో గాజా నగరాన్ని ధ్వంసం చేస్తుందన్నారు. దాడులు ఆపివేయాలని ఐక్యరాజ్య సమితి చెబుతున్నా, అమెరికా సామ్రాజ్యవాదం, ఇజ్రాయిల్ కలసి దాడులు కొనసాగిస్తున్నాయన్నారు. దాడులు ఆపాలని తీర్మానాన్ని ఆమోదించారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు వై వి, ఎన్.బ్రహ్మయ్య, విల్సన్, కె.నవజ్యోతి, ఎన్‌వి నరసింహారావు, బి.సాంబశివరావు, నీలాంబరం, బషీర్ అహ్మద్, టి.నరసింహారావు, సిహెచ్ వెంకటేశ్వర్లు, పావని, సురేష్, జి.ప్రభుదాస్, డి.సుధాకర్, సమత, బి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రీ-సర్వే పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో రీ- సర్వే కార్యక్రమాన్ని నిర్దిష్ట పరిధిలోపు పూర్తిచేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశించారు.రీ -సర్వే కార్యక్రమం పై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాల్లో అవగాహన కార్యక్రమం, సమీక్ష నిర్వహించారు. రీ - సర్వే కార్యక్రమం పై రాష్ట్ర స్థాయిలో సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా డిఆర్ఓ వినాయకం, ట్రైని కలెక్టర్ కల్పశ్రీ పాల్గొన్నారు.రీ-సర్వేలో ప్రధానంగా భూముల కొలతలు గుర్తింపు, హద్దురాళ్ళు వేయటం, భూయాజమాన్య పద్ధతులు గుర్తింపు, సర్వే నంబర్లు, ఆన్ లైన్ ట్రాన్స్ ఫర్, భూముల గుర్తింపు ప్రక్రియను సజావుగా సాగేలా ని చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో రీ-సర్వే కి సంబంధించి, అనుసరించాల్సిన విధానాలను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను, ఆర్డీవోలు, తహాశీల్దార్లు, రెవెన్యూ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

తహాశీల్దార్ కార్యాలయంలో జెసి తనిఖీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండల రెవిన్యూ అధికారి కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ మంగళవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మూడో విడత రిసర్వే పనులను పరి శీలించారు. అసైన్డ్ భూములు, ఇనాం భూములు, మ్యుటేషన్ కన్వర్షన్, సబ్ డివి జన్స్, ఎఫ్- లైన్ పిటిషన్లు వ్యవసాయ భూములు మార్పులు వంటి విషయాలపై సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు.

సిబ్బంది తో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్


లబ్ధిదారునికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస రెడ్డి

ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులకూ సహాయం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆరోగ్య శ్రీ పరిధిలోకి రాని వ్యాధులను నయం చేయించుకునే ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. నరసరావుపేట పట్టణంలోని 25వ వార్డ్ పెద చెరువులోని టి.గిరిజ కుమారి అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు కోసం ముఖ్యమంత్రి సహా నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన రూ.10 లక్షల ఆర్ధిక సహాయ (చెక్కును) ఎమ్మెల్యే మంగళవారం తన కార్యాలయంలో గిరిజకుమారికి అందజేశారు.

రేపటి నుండి 2వ విడత అక్రిడేషన్ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో 2వ విడతలో మంజూరైన ఉమ్మడి గుంటూరు జిల్లా నుండి ప్రస్తుత మవుతున్న పత్రికలకు సంబంధించి అక్రిడిటేషన్ కార్డులను, మొదటి విడతలో పెండింగ్లో ఉన్న ఆక్రిడిటేషన్ కార్డులను గురు వారం నుండి పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయం నుండి మంగ ళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నరసరావుపేట పట్టణంలోని ప్రకాష్ నగర్ లో ఉన్న జిల్లా పౌర సం బంధాల శాఖ అధికారి కార్యాలయంలో కార్యాలయ పని వేళల్లో సంప్రదించాలని పేర్కొన్నారు.

నూతన ఎస్ఐ రవీంద్రకు సన్మానం

ప్రజాశక్తి-రొంపిచర్ల

స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇటీవల ఎస్.ఐ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన కె.పి.రవీంద్ర ను మంగళవారం మండల వైసిపి నాయకులు అభినందించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, సమస్మాత్మక గ్రామాలలో ఎటువంటి గొడవలు జరగకుండా శాంతియుత వాతావరణము నెలకొల్పాలని కోరారు. అనంతరం నూతన ఎస్ ఐ రవీంద్రను దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిపి గడ్డం వెంకట్రావు, వీరవట్నం గ్రామ సర్పంచ్ కె.శివారెడ్డి, వైసిపి మండల నాయకులు పి.రవీంద్ర బాబు, జి.మాణిక్యం, బీరం భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైసిపి నాయకులు హరి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి -సత్తెనపల్లి రూరల్

వైసిపి యువ నాయకులు సదనం హరి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి .హరి నివాసం వద్ద జరిగిన పుట్టినరోజు వేడుకల్లోరాష్ట్ర జల వనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు, గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్. నిమ్మకాయల రాజనారాయణ , నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబులు తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా నాయకులు సదనం హరి దంపతులను సత్కరించారు. అనంతరం మంత్రి అంబటి మాట్లాడారు.

తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టండి

కౌన్సిల్ సమావేశంలో సభ్యులు

ప్రజాశక్తి-మాచర్ల

వచ్చే వేసవిలో అసెంబ్లీ ఎన్నికలు జరగ నున్నాయని, ఆ సమయంలో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కౌన్సిలర్ సుభాని అధికారులకు సూచించారు. మున్సిపల్ చైర్మన్ మాచర్ల చినఏసోబు అధ్యక్షతన మంగళవారం కౌన్సిల్ హాల్‌లో కౌన్సిల్ సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్ సుభాని మాట్లాడుతూ ఇటీవల వాటర్ సరఫరాలో అంతరాయం వస్తే పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడిన ఘటనను గుర్తు చేశారు. మాచర్ల టౌన్‌కు మున్సిపాలిటీ అందించే నీటి సరఫరా కీలకమన్నారు. వేసవిలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నట్లు గుర్తు చేశారు. అదే సమయంలో నీటి ఎద్దడి తలెత్తితే పరిస్థితులు ఏంటి అని గుర్తు చేశారు. అధికారులు ప్రత్యేక శ్రద్ధతో ముందుస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. మరో కౌన్సిలర్ మదార్ సాహేబ్ మాట్లాడుతూ ర్యాటి ఫికేషన్స్ ఆమోదించటం ఏంటి, సమావేశాలు పెట్టి ఆయా అంశాలపై చర్చించి మంచి నిర్ణయాలు తీసు కోవచ్చునని సూచించారు. తన వార్డులో పనులు చేయని కాంట్రాక్టర్‌కు ప్రస్తుత ఎజెండాలో మరి కొన్ని పనులు అప్పగిస్తున్నట్లు ఉందన్నారు. తమ వార్డులో తీసుకున్న పనులు పూర్తి చేసిన తరువాత అతనికి ఇతర పనులు అప్పగించాలని కోరారు. వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు మాట్లాడుతూ కోతుల సమస్యపై అధికారులు పట్టించుకోవాలన్నారు. పబ్లిక్ టాయ్ లెట్స్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. నీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పట్టణంలో డబుల్ ట్యాప్ కనక్షన్స్ ఉన్నట్లు బిల్లులు వస్తున్నాయని వాటిని సరిచేయాలన్నారు. మరో కౌన్సి లర్ గట్ల అరుణకుమారి మాట్లా డుతూ తమ వార్డులో లో ఓల్టేజి సమస్యను నివారిం చాలన్నారు. లే ఆవుట్స్‌లో నిర్మాణాలకు అంతరాయం లేకుండా వాటర్ సరఫరా చేయాలన్నారు. కౌన్సిలర్ సుభాని మాట్లాడుతూ కుక్కల సమస్య కూడ తమ వార్డులో ఉందన్నారు. స్పందించాలని అధికారులను కోరారు.

లయన్స్ క్లబ్ వారు నిలిపి వేసిన వాటర్ ప్లాం ట్‌ను పునరుద్ధరణ చేసి తమ ప్రాంతంలో తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. మున్సిపల్ చైర్మన్ మాచర్ల చినఏసోబు, కమిషనర్ ఇవి రమణబాబులు మాట్లా డుతూ మంచి నీటి సమస్యపై ప్రత్యేక శ్రద్ధతో పని చేస్తున్నట్లు వివరించారు. పట్టణంలోని 19 లే ఆవుట్స్ కాలనీలకు ఆర్చిల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. సమావేశంలో డిఇ మధుసూదన్‌రావు, ఎఇలు ఎ.ఆదిత్య, జాన్‌శ్యామూల్, ఆర్ఐ వెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్రీయ ఐక్యత దినోత్సవం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మహోన్నత వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో భారతదేశ మొదటి ఉప ప్రధాని, మొదటి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. పట్టణంలో రాష్ట్రీయ ఐక్యత దినోత్సవం(రాష్ట్రీయ ఏక్తా దివస్)ను పల్నాడు జిల్లా పోలీసులు ఘనంగా నిర్వహించారు. పల్నాడు జిల్లా పోలీసులు చేపట్టిన ఐక్యత కోసం పరుగు కార్యక్రమాన్ని పట్టణంలోని స్థానిక మల్లమ్మ సెంటర్ నుండి అదనపు ఎస్పీ(ఏఆర్)ఎస్పీ ఇతర పోలీస్ అధికారులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు పోలీస్ బ్యాండ్ ధ్వనులతో మల్లమ్మ సెంటర్ నుండి పల్నాడు బస్టాండ్ వరకు ఐక్యత కోసం పరుగు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అదనపు ఎస్పీ(ఏఆర్) రామచంద్రరాజు ,ఏఆర్ డిఎస్పీ చిన్నికష్ణ, డిఎస్పీ కెవి మహేష్, సీఐలు, ఆరైలు,పోలీస్ సిబ్బంది , రెవెన్యూ అధికారులు,పట్టణ ప్రజలు ,విద్యార్థిని - విద్యార్థులు పాల్గొన్నారు. ఏఆర్ డిఎస్పీ శ్రీ చిన్ని కృష్ణ హాజరయ్యారు. దేశ ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞ చేపించారు. **అమరావతి:** ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి మానవహారం ప్రదర్శించారు. అనంతరం ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. **క్రోసూరు:** పటేల్ జయంతి, ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని శ్యామ్ మిత్ర మండలి ఆధ్వర్యంలో క్రోసూరు జిల్లా పరిషత్ ఆవరణలో నిర్వహించారు. **మాచర్ల :** స్థానికి ఎంపిడిఓ కార్యాలయంలో మాజీ ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

ప్రశాంతంగా సత్తెనపల్లి కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్: మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ తులసి అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ప్రతిపక్షాల చిన్న చిన్న ప్రశ్నలతో సభ ప్రశాంతంగా ముగిసింది. 24 అంశాలతో ప్రవేశపెట్టిన అజెండా అంశాలపై జనసేన పార్టీ కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్ అజెండా లోని కొన్ని అంశాలపై ప్రశ్నించారు. అజెండాలోని 5వ అంశం పై మాట్లాడుతూ ఒకవైపు సాగర్ జలాశయంలో నీటి లభ్యత లేకుంటే తాగునీటి మరమ్మత్తు పేరుతో రూ4 లక్షలు నిధులు కేటా యించారు ఎందుకని ప్రశ్నించారు. దీనిపై కమిషనర్ షమ్మీ మాట్లాడుతూ పట్టణ ప్రజల అవసరానికి తగిన విధంగా నీటి నిల్వల సామర్థ్యం లేదని, ఈ సమస్య పరిష్కారం కోసం మంత్రి అంబటి రాంబాబు ప్రత్యేక చొరవ చూపి ఇరిగేషన్ అధికారులతో సంప్రదించి గుంటూరు జిబిసి కాల్వా నుండి మరొక పైపు లైన్ ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు చెప్పారు. అందుకు అవసరమైన సంప్, పైపులు అదేవిదంగా నీటి సామర్థ్యాన్ని పెంచేందుకు ఓవర్ హెడ్ ట్యాంక్ మరమ్మతుల నేపథ్యంలో నిధులు కేటాయించటం జరిగిందని వివరించారు. అనంతరం సుమన్ మాట్లాడుతూ గత మూడు నెలల క్రితం పట్టణంలోని ఓ వార్డులో స్థానిక వాలంటీర్ చేతి వాటాన్ని ప్రదర్శించి రూ.3లక్షలు 50 వేలు అవినీతికి పాల్పడిన విషయాన్ని ప్రస్తావించారు. అతనిపై క్రిమినల్ కేసులు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. దీనిపై కమిషనర్ మాట్లాడుతూ అతనిపై చట్టపరమైన చేర్యలు తీసుకుంటామని ఎవరినీ వదిలిపెట్టమని స్పష్టం చేశారు. అనంతరం అజెండాలోని అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

రుణాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

రైతులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించే సేవలను, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అందులో భాగంగా రైతులు 33 పైసల వడ్డీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ రామ్ కుమార్ అన్నారు. వెల్దుర్తి మండలంలోని ఉప్పలపాడులో సోమవారం రాత్రి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాచర్ల మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఎస్ కష్ణారెడ్డి అధ్యక్షతన రైతుల రాత్రి శిబిరం ఏర్పాటు చేశారు.

ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజుపాల్ ఆధ్వర్యంలో సత్తెనపల్లి సెంటర్‌లోని ఇందిరా గాంధీ విగ్రహాలకు 39వ వర్ధంతి మరియు వల్లభాయ్ పటేల్ 148 వ జయంతి వేడుకలు ఘనంగా ఈ సందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా చుక్క చంద్రపాల్ హాజరయ్యారు. పీసీసీ కార్యదర్శి మాదలశెట్టి వేదాద్రి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త లక్ష్మయ్య, సీనియర్ నాయకులు షేక్ అజీమ్, షేక్ చాంద్ భాషా, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జలీల్,కోట ఆనంద్, సిద్ధల మోహన్ రావు, మంగల పూరి శంకర్రావు, జెట్టి శేఖర్,గుజ్జర్లపూడి కన్నా,జిల్లెల్ల పాల్ రాజు పాల్గొన్నారు. మంగళగరిలోని కాంగ్రెస్ కార్యాలయంలో,మాచర్లలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పొన్నూరులోని 23వ వార్డు లోని ఇందిరా గాంధీ విగ్రహానికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జక్కా శ్రీనివాస్ నివాళులర్పించారు. అమరావతి మండలంలోని లింగాపురంలోయూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో, కారంపూడిలోని ఇందిరా గాంధీ బొమ్మ సెంటర్ లో కాంగ్రెస్ కార్యకర్తలు,పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి నివాళులర్పించారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
బుధవారం 1 నవంబర్ 2023

పలుచోట్ల జాతీయ సమైక్యతా దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు సిటీ

సర్దార్ వల్లభాయ్ పటేల్ 148వ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సుప్రజ, క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు పూలమాలలేసి నివాళు లర్పించారు. పోలీసు పెరేడ్ గ్రౌండ్స్ మైదానం నుండి రన్ ఫర్ యూనిటీ పేరుతో ఐక్యత పరుగును ఎఆర్ అదనపు ఎస్పీ కోటేశ్వరరావు, డీఎస్పీ చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐలు రాజారావు, థామస్‌రెడ్డి, రమేష్‌కృష్ణన్, రాఘవయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు

సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రీయ ఏక్తా దివస్‌ను నగరంలోని పలు విద్యాసంస్థల్లో మంగళవారం నిర్వహించారు.

కెఎల్‌పి స్కూల్లో..

స్థానిక జెకెసి రోడ్డులోని కెఎల్‌పి పబ్లిక్ స్కూల్లో ఏక్తా దివస్ సందర్భంగా విద్యార్థులు సమైఖ్యతా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గుజ్జనగుండ్ల సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. పటేల్ జీవిత విశేషాలను పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ వివరించారు. ప్రిన్సిపాల్ వై.రథినీచౌదరి పాల్గొన్నారు.

చలపతి ఫార్మసీలో..

లాంలోని చలపతి ఫార్మసీ కాలేజీలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1, యూనిట్-2 ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా జాతీయ ఐక్యతా ర్యాలీ, ప్రతిజ్ఞ చేశారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు ప్రొఫెసర్ కె.ఎన్.రజినీకాంత్, జి.నాగరాజు పాల్గొన్నారు.

చిప్స్‌లో..

చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులతో సమైఖ్యత ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర హాజరయ్యారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జె.సుబ్బారావు పాల్గొన్నారు.

టిజెపిఎస్ కాలేజిలో..

స్థానిక పట్టాభిపురంలోని టిజెపిఎస్‌లో జాతీయ ఐక్యతా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో చలమయ్య డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు, టిజెపిఎస్ కాలేజి వైస్

సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళులు

ప్రిన్సిపాల్ ఎ.భానుమురళీధర్ ప్రసంగించారు.

సిబిసి ఆధ్వర్యంలో జేకేసీలో

రాజ్యాంగంలో పొందుపరిచిన సమాన హక్కులు దేశ ఐక్యతకు పునాది అని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ గుంటూరు ఫీల్డ్ ఆఫీస్ ఆధ్వర్యంలో జెకెసి కాలేజిలో సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమాలు మంగళవారం జాతీయ ఐక్యతాదినోత్సవంతో ముగిశాయి. లక్ష్మణరావు మాట్లాడుతూ 140 కోట్ల జనాభాతో భిన్నత్వంలో, ఏకత్వా నికి భారత్ ప్రతీకగా నిలుస్తుందన్నారు. స్వాతంత్ర్యం పొందే నాటికి దేశవిభజన, సంస్థానాల విలీనం, మరోవైపు తీవ్ర కరవు నెలకొని ఉన్నా పటేల్ సమర్థవంతంగా ప్రజాస్వామిక భారతదేశ నిర్మాణానికి కృషి చేశారని అన్నారు. సీబీసీ గుంటూరు ఫీల్డ్ ఆఫీసర్ ఆర్.రమేశ్చంద్ర, సమావేశంలో నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, కేంద్ర వైద్యసర్వీసుల చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ కోటేశ్వరరావు, జేకేసీ ప్రధాన అధ్యాపకులు డాక్టర్ ఐ.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దుగ్గిరాల

ఎంపిడిఒ, పంచాయతీ కార్యాలయంలో సమైక్యతా దినోత్సవాలు నిర్వహించారు. ప్రదర్శన నిర్వహించి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద ప్రతిజ్ఞ చేశారు. ఎంపిపి డి.సంతోష్ రూపవాణి, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ డి.వీరయ్య, సర్పంచ్ బి.ఖుషీబాయ్, వైసిపి నాయకులు బి.వెంకటేశ్వర నాయక్, డి.వెంకటేశ్వరరావు, కె.క్రాంతికుమార్ పాల్గొన్నారు.

సురక్ష క్యాంపును సందర్శించిన మేయర్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గుంటూరు

ఆరోగ్యాంధ్ర సాధనే ధ్యేయంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సిఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు అన్నారు. మంగళవారం స్థానిక నల్లచెరువులోని వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సురక్ష క్యాంపును ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్‌తో కలిసి మేయర్ సందర్శించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ టి.హనుమాయమ్మ యోగేశ్వరరావు పాల్గొన్నారు.

డోకిపర్రు చెరువు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని డోకిపర్రు ప్రధాన చెరువు అభివృద్ధి పనులను జెడ్‌పిటిసి కె.సిద్ధయ్య మంగళవారం ప్రారంభించారు. కొంతకాలంగా చెరువు కట్ట మొత్తం పిచ్చి కంప, పొదలతో నిండి ఉంది. మనుషులు రాకపోకలకూ వీల్లేనని పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల్లో అవసరాన్ని బట్టి చెరువు నీటిని వాడుకునేలా ముందస్తు చర్యల్లో భాగంగా అభివృద్ధి పనులు చేపట్టామని సిద్ధయ్య తెలిపారు. చెరువు చుట్టూ పారిశుధ్యాన్ని మెరుగు చేసి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిసామని అన్నారు. పంచాయతీ కార్యదర్శి బి.రమేష్ మాట్లాడుతూ చెరువు పరిసరాల్లో అపారిశుధ్యానికి తావులేకుండా ప్రజలూ

సహకరించాలని కోరారు. పశువులు కాపర్లు, గొర్రెలు, మేకల కాపర్లు కూడా చెరువు వద్దకు తమ జీవాలను తీసుకురావొద్దని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచి కొండెపోగు సామ్రాజ్యం కోటేశ్వరరావు, రాచమంటి పాండురంగ పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ అధికారులు, విద్యార్థులకు అవార్డులు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

సామాజిక విలువలతో కూడిన జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) సేవలు అభినందనీయమని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వీసీ పి.రాజశేఖర్ అన్నారు. వర్సిటీ జాతీయ సేవా పథకం విభాగం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో వర్సిటీ పరిధిలోని కళాశాలల ఎన్ఎస్ఎస్ అధికారుల సమావేశం, అవార్డుల ప్రదానోత్సవం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి వర్సిటీ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.రవిశంకర్‌రెడ్డి అధ్యక్షత వహించగా ఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధికారి డాక్టర్ పి.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలలు అభివృద్ధి పథంలో వెళ్లాలన్నా, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందాలన్న ఎన్ఎస్ఎస్ ఎంతో తోడ్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ పరిధిలోని ప్రకాశం, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల కళాశాలల్లో ప్రతిభ చూపిన ఎన్ఎస్ఎస్ అధికారులకు అవార్డులు ప్రదానం చేశారు. గుంటూరు జిల్లా నుండి డాక్టర్ జె.వి.సుధీర్ కుమార్ (టిజెపిఎస్ కళాశాల) డాక్టర్ ఆర్.నరేష్‌బాబు (నిర్మల ఫామసీ కళాశాల) ప్రొఫెసర్ కె.వి. నిరూపమ (యూనివర్సిటీ కళాశాల ఆర్కిటెక్చర్), డాక్టర్. సి. హెచ్. రవి కుమార్ (డాక్టర్. వైస్. ఆర్. యూనివర్సిటీ కళాశాల),డాక్టర్. బి. సుధాకర్‌రెడ్డి (ప్రభుత్వ డిగ్రీ కళాశాల చేబ్రోలు), బాపట్ల జిల్లా నుండి జి.కల్యాణి (బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల), పల్నాడు జిల్లా నుండి డాక్టర్ ఎస్‌కె మహమ్మద్‌బాషా (ఏ. పి. రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల, నాగార్జున సాగర్), ప్రకాశం జిల్లా నుండి డాక్టర్ ఎం.హర్ష ప్రియతమ్ దేవ్ కుమార్ (యూనివర్సిటీ పిజి క్యాంపస్, ఒంగోలు) అవార్డులు అందుకున్నారు. టిజెపిఎస్ కళాశాల

నుండి ఇద్దరు విద్యార్థులు, బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల నుండి ఇద్దరు విద్యార్థులు, డాక్టర్ వైఎస్ఆర్ యూనివర్సిటీ కళాశాల నుండి ఇద్దరు విద్యార్థులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చేబ్రోలు నుండి ఒక్క విద్యార్థికి యూనివర్సిటీ స్థాయిలో అవార్డులు అందించారు. కార్యక్రమంలో రెక్టార్ పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ బి.కరుణ, ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.రామచంద్రరావు పాల్గొన్నారు.

పొలాలకు రెండ్రోజుల్లో సాగునీరు : వైసిపి

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ : రైతులకు సాగునీరు అందించడానికి ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పూర్తి సహకారం అందిస్తున్నారని వైసిపి నాయకులు అన్నారు. ఈ మేరకు పొన్నూరులోని ఆ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. వర్షాభావ పరిస్థితుల వల్ల గడ్డు పరిస్థితి వచ్చిందని, అయినా ఎమ్మెల్యే సహకారంతో రెండ్రోజుల్లో సాగునీరు అందిస్తున్నామని అన్నారు. ప్రతి ఛానల్, కెనాల్ ద్వారా నీటి సరఫరా కోసం ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. అయితే రైతులను విస్మరించారంటూ ఎమ్మెల్యేపై మాజీ ఎమ్మెల్యే నరేంద్రకుమార్ కించపరిచేలా వ్యాఖ్యలు చేశారని, ఇలాంటి బురదజల్లే కార్యమ్రాలను సహించబోమని అన్నారు. టిడిపి హయాంలో పంటలకు ధరల్లేక, పరిహారం అందక అనేకమంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని విమర్శిం చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎ.వెంకటేశ్వ రరావు, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ బోర్డు డైరెక్టర్ డి.నారాయ ణరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ బి.రంగా రావు, నూర్ బాషా అల్లా బక్షు, ఆర్.ఆదిశేషులు పాల్గొన్నారు.

డిసెంబర్ 10 వరకు ఓటర్ల సర్వే

ప్రజాశక్తి - చేబ్రోలు : ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులకు సర్వే డిసెంబర్ 10వ తేదీ వరకూ జరుగుతుందని డ్వామా పీడీ, చేబ్రోలు మండల ఇఆర్ఒ హరిహరనాథ్ అన్నారు. బిఎల్ఒలతో మంగళవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ సర్వే వివరాలను ఎఇఆర్ఒలు ఎప్పటికప్పుడు తహశీల్దార్‌కు అందించాలని చెప్పారు. ఒకే ఇంటిలో పదిమంది కంటే ఎక్కువ ఓటర్లు ఉండకూడదని, వందేళ్లు దాటిన ఓటర్ల వివరాలను తప్పకుండా విచారణ చేయాలని, ప్రత్యేక అవసరాలు గల, వికలాంగ ఓటర్ల వివరాలను స్పష్టంగా తెలపాలన్నారు. సమీక్షలో తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ, ఇఒపిఆర్‌డి జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'మాదిగలకు జనాభా నిష్పత్తి ప్రకారం సీట్లివ్వాలి'

ప్రజాశక్తి - మంగళగిరి : వచ్చే ఎన్నికల్లో మాదిగలకు జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు 15 ఎమ్మెల్యేలు, 3 ఎంపీ సీట్లను కేటాయించాలని ఎంఆర్‌పిఎస్ అమరావతి రాజధాని వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.నాగయ్య మాదిగ డిమాండ్ చేశారు. స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం జరిగిన రాష్ట్రస్థాయి సదస్సుకు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. రాష్ట్రంలో మాదిగల జనాభా 50 లక్షల పైబడి ఉందన్నారు. రాష్ట్రం మొత్తం మీద ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గాలు 29, ఎంపీ నియోజకవర్గాలు 4 ఉండగా వీటిలో మాలలకే ఎక్కువ అవకాశాలను వైసిపి, టిడిపి కల్పిస్తున్నాయని అన్నారు. గత ఎన్నికల్లో మాలలకు 21 ఎమ్మెల్యే, 3 ఎంపీ స్థానాలు కేటాయించి, మాదిగలకు మాత్రం 8 ఎమ్మెల్యే, ఒక ఎంపీ స్థానం ఇచ్చారని చెప్పారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు జె.జశ్వంత్‌రాణి, నాయకులు పి.ప్రభుదాసు మాదిగ, రత్తమ్మ, కె.నవీన్ మాదిగ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : కెఎల్‌యు రోడ్లో లైన్ల మార్పు పనుల దృష్ట్యా కొలనుకొండ, గుండిమెడ గ్రామాల్లో బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాకు, అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అక్కల సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన జారీ చేసి ప్రజలు సహకరించాలని కోరారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి - చేబ్రోలు : శలపాడులో పూరిల్లు దగ్ధమైన నేపథ్యంలో బాధిత కుటుంబానికి రూ.5 వేలు, 25 కిలోల బియ్యాన్ని సర్పంచ్ తండ్రి మన్నెం వేణుగోపాల్‌రావు, తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ అందించారు. మంగళవారం తెల్లవారుజామున విద్యుద్ఘాతంతో పూరింటితోపాటు వరి గడ్డివామి, రెండు నీళ్ల ఇంజన్లు, ఇంట్లోని వస్తువులన్నీ దగ్ధమై రూ.లక్షన్నరఆస్తినష్టం వాటిల్లింది.

మాట్లాడుతున్న ఆస్ట్రేలియన్ కౌన్సిల్ జనరల్ సారా కిర్లూ

ఇండియా మాదిరే ఆస్ట్రేలియాలోనూ భిన్న సంస్కృతులు

వర్సిటీని సందర్శించిన ఆస్ట్రేలియన్ కౌన్సిల్ జనరల్ సారా కిర్లూ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

భారతదేశం లాగానే ఆస్ట్రేలియా కూడా భిన్న సంస్కృతుల గల దేశమని, వలస దేశమేనని ఆస్ట్రేలియన్ కౌన్సిల్ జనరల్ సారా కిర్లూ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాన్ని ఆమె మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సారా కిర్లు మాట్లాడుతూ ఇండియా - ఆస్ట్రేలియాల మధ్య విద్య, పర్యాటక రంగానికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, ఇండియా నుండి ఆస్ట్రేలియాకు పెద్దయెత్తున ఇండియన్ ఉత్పత్తులు అందుతున్నాయని చెప్పారు. ఆస్ట్రేలియాలో స్థిరపడుతున్న భారతీయుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్నారు. ప్రపంచంలో మొదటి 100 విశ్వ విద్యలయాల్లో ఆస్ట్రేలియా నుండి 7 ఉన్నాయని, దాదాపుగా ఒక లక్ష మంది భారతీయులు ఆస్ట్రేలియాలో చదువు కోసం వస్తున్నా వెల్లడించారు. వీరికి చాలా ఫెలోషిప్‌లు, స్కాలర్‌షిప్‌లు తామిస్తున్నట్లు చెప్పారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో సెంటర్ ఫర్ ఆస్ట్రేలియన్ స్టడీస్‌లో పరిశోధనలపై సంతృప్తి వ్యక్తం చేశారు. వీసీ పి.రాజశేఖర్ మాట్లాడుతూ ఆస్ట్రేలియాతో కలిసి భారతదేశం అనేక రంగాల్లో పరస్పరం సహకరించుకుంటూ అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. యూనివర్సిటీలో సెంటర్ ఫర్ ఆస్ట్రేలియన్ స్టడీస్ 2020లో ప్రారంభించామని, అప్పటి ఆస్ట్రేలియన్ కౌన్సిల్ నుండి వచ్చిన ప్రతినిధి ఈ సెంటర్‌కు అనేక ప్రోత్సాహకాలు అందించారని గుర్తు చేశారు. పరిశోధనలను విస్తృతం చేసేందుకు ఆస్ట్రేలియా స్టడీస్ సెంటర్లో హిమానిటీస్, సోషల్ సైన్సెస్ విభాగాలను మిళితం చేయనున్నట్లు ప్రకటించారు. సెంటర్ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని సారా కీర్లును కోరారు. కార్యక్రమంలో వైస్ కౌన్సిల్ శామ్యూల్ మేయర్స్, వర్సిటీ రెక్టార్ పి.వరప్రసాద్‌మూర్తి, రిజిస్ట్రార్ బి.కరుణ, ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ సెల్ డైరెక్టర్ జి.చెన్నారెడ్డి పాల్గొన్నారు.

కబడ్డీ అంతర్ కళాశాలల పోటీలు

నరసరావుపేటలోని కృష్ణవేణి డిగ్రీ కాలేజీలో అట్టహాసంగా ప్రారంభం

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

విద్యార్థులు తమ దైనందిన జీవితంలో ఆటలు కూడా భాగం కావాలని, ఆటల ద్వారా ఆరోగ్యంతో పాటు వినోదం అందుతుందని కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు అన్నారు. నరసరావుపేట పట్టణం చిలకలూరిపేట రోడ్డులోని కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో మంగళవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల కబడ్డీ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. వర్సిటీ పరిధిలోని 23 పురుషుల జట్లు పాల్గొన్న ఈ పోటీలను వర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ స్పోర్ట్స్ బోర్డ్ డాక్టర్ పి జాన్సన్, కృష్ణవేణి కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాతాని మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఒత్తిడి ఆందోళనలు తగ్గుతాయన్నారు. శారీరకంగా ఆరోగ్యంగా ఉన్న పిల్లలలో మెదడు పనితీరు చురుకుగా ఉంటుందన్నారు. యాంత్రికంగా పుస్తకాలు చదవడం, సెల్ ఫోన్, టీవీలతో గడిపే పిల్లలతో పోలిస్తే ఆటలు వాడే వారిలో భావోద్వేగాలకు వ్యత్యాసం ఉంటుందన్నారు. తమ కళాశాలలో అవలంబిస్తున్న విద్యా బోధన మౌలిక సదుపాయాల కల్పనలు పరిశీలించిన నేషనల్ అసెస్మెంట్ అక్రిడేషన్ కౌన్సిల్ (నాక్) ఇటీవల ఏ గ్రేడ్ గుర్తింపు లభించిందన్నారు. పోటీలను కళాశాల డైరెక్టర్ కోమటినేని నాసరయ్య, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ కార్యదర్శులు డాక్టర్ బుజ్జి, డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ప్రిన్సిపల్ నాతాని, డాక్టర్ పి.జాన్సన్ తదితరులు

తొలిరోజు విజేతలు

ఇదిలా ఉండగా తొలిరోజు జోటీల్లో నరసరావుపేట పాలడుగు నాగయ్య చౌదరి కొత్త రఘురామయ్య కళాశాలపై గుంటూరు జెకెసి కళాశాల గెలుపొందింది. ఆర్ విఆర్ జెసి కాలేజీ గుంటూరుపై ఏపీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల నాగార్జున సాగర్ విజయం సాధించింది. నరసరావుపేట శ్రీమతి కాసు రాఘవమ్మ బ్రహ్మానందరెడ్డి కళాశాలపై బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల గెలుపొందింది. రేపల్లె ఏబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలపై చేబ్రోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విజయం సాధించింది. సత్తెనపల్లి అన్నం గురవమ్మ కృష్ణమూర్తి కళాశాలపై పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, ధనలక్ష్మి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలపై విక్టరీ డిగ్రీ కళాశాల గెలుపొందింది.

నా ప్రమేయం లేకుండానే తీర్మానాలు

మండల పరిషత్ సమావేశంలో కొమెరపూడి సర్పంచ్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

తన ప్రమేయం లేకుండానే పంచాయతీ కార్యదర్శి తీర్మానాలు ఇస్తున్నారని, సర్పంచ్‌గా తనకు గౌరవం లేనప్పుడు రాజీనామా చేస్తానని మండలంలోని కొమెరపూడి సర్పంచ్ కొరివి అనిల్ కుమార్ ఆవేదన వ్యక్తంచేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి యలవర్తిపాటి షేక్ జైబూన్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. తాను ఎస్సీ సామాజిక తరగతికి చెందిన కారణంగా చులకనగా చూస్తున్నారని అన్నారు. గుడిపూడి ఎంపిటిసి వజ్రాల రోశిరెడ్డి మాట్లాడుతూ గుడిపూడి సర్పంచ్ తిరుపతయ్యకు ఇంతవరకు చెక్ పవర్ ఇవ్వలేదని ఇప్పటికైనా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాకాలపాడు సర్పంచ్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ కొమెరపూడి, ధూళిపాళ్ల గ్రామాలకే మండల గ్రాంట్ ఇస్తున్నారని తమ గ్రామాలకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు.

బిఎస్‌సి అగ్రికల్చర్ ప్రవేశానికి రేపటి నుండి వెబ్ ఆప్షన్లు

ప్రజాశక్తి - తాడికొండ

ఆచార్య ఎన్‌జి రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో డిప్లొమా విద్యార్థులకు అగ్రిసెట్-2023 ర్యాంకుల ద్వారా 2, 3, 4 తేదీల్లో ప్రవేశాలకు బిఎస్‌సి (హాన్స్) అగ్రికల్చర్ సంబంధించి వెబ్ ఆప్షన ప్రక్రియ (ఆన్‌లైన్) జరుగుతుందని రిజిస్ట్రార్ జి.రామారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అగ్రిసెట్ 2023 ర్యాంకుల ద్వారా అర్హత పొందిన డిప్లొమా విద్యార్థులు ఈవెబ్ ఆప్షన్స్ వినియోగించుకోవాలని, ఇతర వివరాల కోసం angrau.ac.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

ఎసిఎంఇ స్కూల్లో హాలోవీన్ వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

ఆక్మే (ఎసిఎంఇ కిడ్స్) స్కూల్లో మంగళవారం హాలోవీన్ వేడుకలు నిర్వహించారు. చిన్నారులు ఎంతో ఉత్సాహంగా వివిధ రకాల అలంకరణలతో పాల్గొన్నారు. పాఠశాల డైరెక్టర్ దీప్తి నందమూరి మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవటం నేటి బాల బాలికలకు ఎంత ముఖ్యమన్నారు. వారిని సంతోషంగా ముందుకు నడిపించటం పాఠశాల ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష శిబిరాలకు 50 లక్షల మంది హాజరు

శిబిరానికివచ్చిన వారితో మాట్లాడుతున్న ఎమ్‌టి కృష్ణబాబు

ప్రజాశక్తి-మంగళగిరి

జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్‌టి కృష్ణబాబు అన్నారు. పట్టణంలోని మార్కండేయ కాలనీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జరిగిన శిబిరాన్ని ఆయన సందర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 12 వేల వైద్య శిబిరాలను నిర్వహించామని, మరో రెండు వేలు వైద్య శిబిరాలను నిర్వహిస్తామని చెప్పారు. క్యాంపుల్లో సుమారు 450 ఓపీలు వస్తున్నాయని, ఇప్పటి వరకు 50 లక్షల మంది హాజరయ్యారని, లక్ష మందిని ఆరోగ్యశ్రీ రిఫరల్ ఆసుపత్రులకు రిఫర్ చేశామని వివరించారు. ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ చేయించడం ప్రధాన కార్యక్రమంగా పెట్టుకున్నామని, ఆ యాప్‌లో స్పెషాలిటీ ఆసుపత్రులు, ఆస్పత్రుల్లో సదుపాయాలను ఉపయోగించుకోవాల్సిన విధానం, ఆరోగ్య మిత్రల ఫోన్ నంబర్లు ఉంటాయన్నారు. వీటిపై రూపొందించిన బ్రోచర్‌ను ప్రతి కుటుంబానికీ అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జైనివాస్, సీఈవో హరేంద్ర ప్రసాద్, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రావణబాబు, రత్నప్రసాద్, మంగళగిరి కార్పొరేషన్ కమిషనర్ యు.శారదాదేవి, అడిషనల్ కమిషనర్ కె.హేమమాలిని, వైద్యులు ప్రియాంక, శృతి పాల్గొన్నారు.

వివాలో ఫిట్ ఇండియా 4కె రన్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని పెదకాకాని మండలం నంబూరులోని వివా ది స్కూల్ విభాగం ఆధ్వర్యంలో ఫిట్ ఇండియా 4కె నాలుగు కిలోమీటర్ల క్రాస్ కంట్రీ పరుగు పందెం నిర్వహించారు. వివ ప్రాంగణం నుండి గొల్లపూడి గ్రామం మీదగా ఈ పరుగు పందెం కొనసాగింది. మార్గం మధ్యలో ఏర్పాటు చేసిన అవాంతరాలను అధిగమించి విద్యార్థులు పరుగును కొనసాగించారు. తొలత వివా చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సోదర భావంతో మెలిగి దేశ సమైక్యతను చాటాలని చెప్పారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, వ్యాయామం, పరుగును ప్రతిరోజు దినచర్యలో భాగంగా చూసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులచే ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎల్టి కమాండర్ కె.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ చదలవాడ సరళ, సీబీఎస్సీ సంధానకర్త జ్యోతి మెటిల్డా, ఐబి సంధానకర్త కె.మాధవి, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

పొలం వద్ద రైతు వేయించిన ఇనుప చువ్వలు

డబ్బుతో డాక్టర్ ప్యారడైజ్‌కు వచ్చేయ్..

రైతు నుండి అధికారి లంచం డిమాండ్

ప్రజాశక్తి-తాడేపల్లి

ఓ సామాన్య రైతును మున్సిపల్ ఉన్నతాధికారి నజరానా చెల్లించాలని హుకుం జారీ చేశారు. ఇందుకు తాడేపల్లి బైపాస్‌రోడ్డులోని డాక్టర్ ప్యారడైజ్ అపార్టుమెంట్‌కు రావాలని, రూ.2 లక్షలివ్వాలని ఆదేశించారు. దీనిపై వివరాల ప్రకారం.. తాడేపల్లి పట్టణంలోని సిఎస్ఆర్ కల్యాణ మండపం రోడ్డులో కారుమంచి సాంబశివరావుకు కొంత భూమి ఉంది. ఈ భూమికి దగ్గరలోనే శ్మశానం ఉంది. రాత్రి పూట ఈ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, గంజాయి, మందు తాగడంతోపాటు మద్యం సీసాలను అక్కడే పడేయడంతో పంట పాడైపోతుందని రైతు చెబుతున్నారు. వీటిని నివారించేందుకు తన భూమిలో కాంక్రీటు గోడ నిర్మించడానికి రైతు సిద్ధమయ్యాడు. మంగళగిరి - తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఓ అధికారి దృష్టికి విషయం వెళ్లింది. ఇక్కడ నిర్మాణాలు ఎందుకు చేస్తున్నారని రైతుపై చిర్రుబుర్రులాడాడు. తన పొలానికి నష్టం వస్తోందని, రక్షణ కోసమే ఈ పని చేస్తున్నానని రైతు చెప్పినా వినిపించుకోలేదు. బైపాస్‌రోడ్డున పక్కన గల డాక్టర్ ప్యారడైజ్ దగ్గరకు వచ్చి రూ.2 లక్షలు ఇవ్వాల్సిందేనని భీష్మించారు. దీనిపై విసుగుచెందిన రైతు ఎంటిఎంసి కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. అయినా సంబంధిత మున్సిపల్ సిబ్బంది రోజూ పొలం దగ్గరకు వచ్చి చూస్తున్నారని, దీనిపై తనకు ఆందోళనగా ఉందని, సమస్యను పరిష్కరించాలని సంబంధిత రైతు కోరుతున్నాడు.